SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

నవశక్తి : ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసోషలిస్టుపార్టీవారపత్రిక -- Vol. 1, no. 1 (Dec. 15, 1937) - Vol. 2, no. 38 (Sept. 06, 1939)

బెజవాడ : M.Chandrasekhararao, 1937-1939.

75 numbers. ; 36 cm.

Includes 1 special issue no. (44) dated 07-11-1938. ;26 cm.

Weekly

In Telugu

Editor: M. Chandrasekhararao

Edited by M.Annapurnayya from 15-12-1937 to 31-08-1938

Published in Rajamandry from 15-12-1937 to 01-06-1938

Published by M. Annapurnayya from 15-12-1937 to 31-08-1938

Library lacks: Vol. 1, nos. 13, 15-23, Vol. 2, no. 12

Description based on: Vol. 1, nos.1, 25 and 37.

Record no. 682

Navaśakti : Āṃdhrarāṣṭrakāṅgresusōṣalisṭupārṭīvārapatrika -- Vol. 1, no. 1 (Dec. 15, 1937) - Vol. 2, no. 38 (Sept. 06, 1939)

Bejavāḍa : M.Chandrasekhararao, 1937-1939.

74 numbers. ; 36 cm.

Includes 1 special issue no. (44) dated 07-11-1938. ;26 cm.

Weekly

In Telugu

Editor: M. Chandrasekhararao

Edited by M.Annapurnayya from 15-12-1937 to 31-08-1938

Published in Rajamandry from 15-12-1937 to 01-06-1938

Published by M. Annapurnayya from 15-12-1937 to 31-08-1938

Library lacks: Vol. 1, nos. 13, 15-23, Vol. 2, nos. 12, 38.

Description based on: Vol. 1, nos.1, 25 and 37.

Record no. 682

---

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began: 22 January 2006

నవశక్తి

Vol. 1, no. 1

(Dec. 15, 1937)

రాజమండ్రి, 1937

Record no. 682

Navaśakti

Vol. 1, no. 1

(Dec. 15, 1937)

Rājamaṇḍri, 1937

Record no. 682

List of issues filmed
Navasakti

Vol. 1, no. 1 (Dec. 15, 1937)
Vol. 1, no. 2 (Dec. 22, 1937)
Vol. 1, no. 3 (Dec. 29, 1937)
Vol. 1, no. 4 (Jan. 5, 1938)
Vol. 1, no. 5 (Jan. 12, 1938)
Vol. 1, no. 6 (Jan. 19, 1938)
Vol. 1, no. 7 (Jan. 26, 1938)
Vol. 1, no. 8 (Feb. 2, 1938)
Vol. 1, no. 9 (Feb. 9, 1938)
Vol. 1, no. 10 (Feb. 16, 1938)
Vol. 1, no. 11 (Feb. 23, 1938)
Vol. 1, no. 12 (Mar. 2, 1938)
Vol. 1, no. 14 (Mar. 16, 1938)
Vol. 1, no. 24 (June 1, 1938)
Vol. 1, no. 25 (June 15, 1938)
Vol. 1, no. 26 (June 22, 1938)
Vol. 1, no. 27 (June 29, 1938)
Vol. 1, no. 28 (July 6, 1938)
Vol. 1, no. 29 (July 13, 1938)
Vol. 1, no. 30 (July 20, 1938)
Vol. 1, no. 31 (July 27, 1938)
Vol. 1, no. 32 (Aug. 3, 1938)
Vol. 1, no. 33 (Aug. 10, 1938)
Vol. 1, no. 34 (Aug. 17, 1938)
Vol. 1, no. 35 (Aug. 24, 1938)
Vol. 1, no. 36 (Aug. 31, 1938)
Vol. 1, no. 37 (Sep. 7, 1938)
Vol. 1, no. 38 (Sep. 14, 1938)
Vol. 1, no. 39 (Sep. 21, 1938)

Continued…

Vol. 1, no. 40 (Sep. 28, 1938)
Vol. 1, no. 41 (Oct. 5, 1938)
Vol. 1, no. 42 (Oct. 12, 1938)
Vol. 1, no. 43 (Oct. 19, 1938)
Vol. 1, no. 45 (Nov. 16, 1938)
Vol. 1, no. 46 (Nov. 23, 1938)
Vol. 1, no. 47 (Nov. 30, 1938)
Vol. 1, no. 48 (Dec. 7, 1938)
Vol. 2, no. 1 (Dec. 14, 1938)
Vol. 2, no. 2 (Dec. 21, 1938)
Vol. 2, no. 3 (Dec. 28, 1938)
Vol. 2, no. 4 (Jan. 4, 1939)
Vol. 2, no. 5 (Jan. 11, 1939)
Vol. 2, no. 6 (Jan. 18, 1939)
Vol. 2, no. 7 (Jan. 25, 1939)
Vol. 2, no. 8 (Feb. 1, 1939)
Vol. 2, no. 9 (Feb. 8, 1939)
Vol. 2, no. 10 (Feb. 15, 1939)
Vol. 2, no. 11 (Feb. 22, 1939)
Vol. 2, no. 13 (Mar. 15, 1939)
Vol. 2, no. 14 (Mar. 22, 1939)
Vol. 2, no. 15 (Mar. 29, 1939)
Vol. 2, no. 16 (Apr. 5, 1939)
Vol. 2, no. 17(Apr. 12, 1939)
Vol. 2, no. 18 (Apr. 19, 1939)
Vol. 2, no. 19 (Apr. 20, 1939)

NAVASAKTI Illustrated Weekly

నవశక్తి

కార్మిక కర్షకులారా! ఏకమ్ముగండు!!

ప్రచురణ: ఉపహారం సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటం ౧ 15—12—37 సంచిక ౯



జననం 1818 మరణం 1883

శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతాలకు మూల పురుషుడు కారల్ మార్క్సు

కోరుమిల్లి అగ్రహారం దేవస్థానం

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా కోరుమిల్లి అగ్రహారంలో వేంచేసియున్న శ్రీనీలకంఠేశ్వరస్వామివారి దేవస్థానం ఆడిట్టురిపోర్టు యీ దిగువ ప్రకటింపబడినది.

ఆదాయము ఖర్చులు తెలియచేయు లెఖ్ఖ

1—7—1925 నుంచి 30—6—1926 కు

ఆదాయము				ఖర్చు			
భూములవల్ల ఆదాయము	120	0	0	అర్చకులకు జీతం	120	0	0
ట్రస్టీవల్ల ఎడ్వాన్సు చేయబడిన సొమ్ము—	200	12	6	పూజలు వగైరాలు	16	6	0
				నందాదీపము	14	10	3
	రు 320	12	6	ఆలయమునకు కట్టబడిన ప్రహారీగోడకు ఖర్చు	95	12	3
				తీర్చిన అప్పులు	74	0	0
					రు 320	12	6

1—7—1926 నుంచి 30—6—1927 కు

ఆదాయము				ఖర్చు			
భూములవల్ల ఆదాయము	120	0	0	అర్చకులకు జీతం	120	0	0
ట్రస్టీవల్ల ఎడ్వాన్సు చేయబడిన సొమ్ము—	71	9	0	పూజలకు	15	8	0
	రు 191	9	0	నందాదీపము	24	8	0
				క్రితము సంవత్సరము చెల్లించవలశ్ని నందాదీపముకు ఖర్చు	31	9	0
					రు 191	9	0

1—7—1927 నుంచి 30—6—1928 కు

ఆదాయము				ఖర్చు			
భూములవల్ల ఆదాయము	292	8	0	నవరాత్రి ఖర్చులు	23	2	0
చెట్లు వగైరా అమ్మినదానివల్ల రాబడి	48	14	0	వుత్సవముల ఖర్చులు	54	7	9
తీసుకొన్న అప్పులు	460	0	0	నందాదీపము	40	15	0
	రు 801	6	0	తదియారాధన ఖర్చులు	48	0	0
				అర్చకునకు జీతం	144	0	0
				కోర్టుఖర్చులు	366	3	0
				టెంపుల్ కమిటీ కంట్రిబ్యూషన్	27	13	0
				పొలములనుండి తీసివేయుటకు అయ్యిన ఖర్చులు	23	6	0
				సాలుఆఖరునకు చిలానిలవ	73	7	3
					రు 801	6	0

1—7—1928 నుంచి 30—6—1929 కు


ఆదాయము				ఖర్చు			
చిలానిల్వ	73	7	3	అర్చకునకు జీతం నెలలు 6 కు	72	0	0
భూములవల్ల ఆదాయము	283	12	6	నవరాత్రి పూజ ఖర్చులు	15	0	0
తీసుకొన్న అప్పులు	102	0	0	వుత్సవములకు ఖర్చు	62	14	9
	రు 459	3	9	నందాదీపము	40	0	0
				తదియారాధన ఖర్చులు	24	0	0
				పోస్టేజి	0	7	0
				ప్రయాణం ఖర్చులు	21	3	0
				కోర్టు ఖర్చులు	158	14	0
				కొలగారము కాలవకుచేర ధాన్యము ఖర్చులు	4	3	6
				తీర్చిన అప్పులు	12	0	0
				సాలుతఖరునకు చిలానిలువ	48	9	6
					రు 459	3	9

1—7—1929 నుంచి 10—6—1930 కు

ఆదాయము				ఖర్చు			
చిలానిల్వ	48	9	6	అర్చకునకు జీతం	144	0	0
భూములవల్ల ఆదాయము	220	1	3	పూజకు అయ్యినఖర్చు	15	0	0
తీసుకొన్న అప్పులు	600	0	0	నందాదీపము	21	13	0
చేబదుళ్ళు తీసుకొన్నవి	45	0	0	తదియారాధన	48	0	0
	రు 913	10	9	ప్రయాణము ఖర్చులు	88	1	0
				కోర్టుఖర్చులు	417	12	0
				టెంపుల్ కమిటీవారికి కంట్రిబ్యూషన్	22	8	0
				తీర్చిన చేబదుళ్ళు	45	0	0
				చిలానిల్వ	111	8	9
					రు 913	10	9

(తరువాయి 15 వ పేజీ)

స్వాగతం! నవశక్తికి సుస్వాగతం!!



కామ్రేడ్ అన్నపూర్ణయ్య 'నవశక్తి' పత్రికను తెలుగులో ప్రారంభిస్తున్న సందర్భాన హృదయ పూర్వకంగా ఆశీస్సులు పంపిస్తున్నా. 'నవశక్తి' నవ శక్తిని రగుల్కొల్పుతుందని ఆశిస్తున్నా.

జవహర్‌లాల్ నెహ్రూ
ఆధ్యక్షుడు: అఖిలభారత కాంగ్రెస్.

కామ్రేడ్ అన్నపూర్ణయ్య తెలుగులో 'నవశక్తి' పత్రికను ప్రారంభిస్తున్న సంగతి మొన్న నేను ఆంధ్ర దేశసంచారం చేసినప్పుడు విన్నాను. 'నవశక్తి' పత్రికకై ఆంధ్రయువజనులు పడుతున్న ఆదుర్దాను స్వయంగా అనేక స్థలాలలో చూచాను. వెనుకవారు నడిపిన కాంగ్రెస్ పత్రికయొక్క ఘనతనుగూర్చి కూడ విన్నాను. ఆంధ్రదేశంలో సామ్యవాదులకు సరియైన పత్రికలేదనే లోపాన్ని పూర్తిచేస్తుందని నమ్ముతున్నాను.

ఆంధ్రదేశంలో సామ్యవాదానికి మంచిభవిష్యత్తుందని నా సంచారానుభవం వల్ల కనుగొంటిని. 'నవశక్తి' యిందులకు మరింత తోడ్పడుతుందని విశ్వసిస్తున్నాను

జయప్రకాశనారాయణ
కార్యదర్శి,
అఖిలభారత కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ.

'నవశక్తి' మనజాతికి, కార్మిక, కర్షకులకు నవశక్తి నొసంగుగాత. అన్నపూర్ణయ్యగారి 'కాంగ్రెసు' నెరుంగని వారాంధ్రాన గలరా? కూలీలకు, రైతులకు యీనాడు యెన్నెన్నో పత్రికల సహాయం అవసరమగుచున్నది. కాంగ్రెసు మంత్రివర్గము ఆవిర్భవించినప్పటినుండియు, కార్మిక కర్షకులకు పత్రికా ప్రపంచమం దిదివరకున్న బలము కూడ తగ్గుచుండుటచేత, సరిగ్గా సమయానికే 'నవశక్తి' నిప్పులురికించు వీరేశలింగంగారి రాజమండ్రినుండి, అన్నపూర్ణయ్యగారి జ్వాలల ద్వారా ఆంధ్రులకు జోహారులొసర్పనున్నదుటకు సంతసము.

ఆచార్య రంగా
అఖిలభారత కిసాన్
సంఘాధ్యక్షుడు.

అనాడు "కాంగ్రెస్" నడిపిన అన్నపూర్ణయ్యగారు యీనాడు "నవశక్తి" వెలుపరించారంటే నాకేగాదు ఆంధ్రదేశానికే ఒకఉత్సాహం. బందికానానుంచి బయటకు వచ్చిన మొదటివారం పదిరోజులలో మేము యిద్దరం కలసికొన్నప్పుడే కుశలప్రశ్నానంతరం "సాధ్యమైనంత త్వరలో పత్రికను తీసుకొని రావాల" ని కోరిన నాకు యీనాడు విపరీతమైనసంతోషం.

నవశక్తి సామ్యవాద పత్రికగా శ్రమికజీవుల పక్షమున పనిచేస్తుందని వేరేచెప్పనవసరంలేదు. ఎటువంటి పరిస్థితులలోనైనా సరే అన్నపూర్ణయ్యగారు తీవ్రపక్షములనే, అభిప్రాయములనే ఆలింగనంచేసి కొంటారు నవశక్తికూడా అదేపంథాననుసరిస్తుందని నానమ్మకం.

నవశక్తిరాకతో సామ్యవాదులకు ఒక ప్రత్యేక పత్రికలేదన్న కొరత, తూర్పుగోదావరికి ఒకరాజకీయ పత్రికలేదన్న లోపముతీరినవి.

నవశక్తి ప్రజాదరణపొందునుగాక! దినదినాభివృద్ధిని నందునుగాక

యస్. జి. ఆచార్య.
సంపాదకులు
ప్రజాబంధు—చిత్రగుప్త




ఇప్పటి భారతదేశపు యువజనతత్వమునకు చిహ్నమే "నవశక్తి". ఆర్థికరాజకీయ సాంఘిక విషయములలో నైచ్యస్థితిలోనున్న మనము, ఒకనూతన శక్తితో విజృంభించి ఈమహా ప్రపంచములో మన జన్మహక్కైన ఔన్నత్యస్థానము పొందుటకు పురికొల్పుశక్తి "నవశక్తి". తెనుగునాడులో సామ్యవాద సిద్ధాంతములను వెదజల్లి నిరంతరము "నవశక్తి" కార్మికకర్షకుల సేవజేయుగాక!

కోమట్రాజు అచ్యుతాంబ.

కామ్రేడ్ అన్నపూర్ణయ్యగారి సంపాదకత్వమున వెలువడు నవశక్తి ఆంధ్రరాష్ట్రములో సోషలిస్టు పత్రికయొక్క విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చుతుందని వేరుగ చెప్ప నవసరములేదు. కూలీలయొక్క రైతుల యొక్క ఆర్థికరాజకీయ హక్కులకొరకు జరిగేపోరాటాలను, మనస్వాతంత్ర్య పోరాటభాగము లేననియు మన పౌరసత్వహక్కులకు జరిగే పోరాటపు భాగము లేననియు ప్రతి సోషలిస్టుపత్రిక ప్రజలకు తెలియజేయాలి. దీనికొరకు సంయుక్త పోరాటము, ఏవిధంగా అభివృద్ధి చెందుతూఉన్నదో పత్రిక చిత్రిస్తూ ఉండాలి. కార్మికకర్షకులను, వారి పోరాటముల ద్వారా జాతీయపోరాటములో పాల్గొనుటకు దారిచూపాలి. ప్రజాతంత్రజాతీయ దృక్పథాలతో పాల్గొనే తదితర వర్గాలకు, కార్మికకర్షక పోరాటాలలో పాల్గొనుటకూ దారిచూపాలి.

ఈవిధంగా ఐక్యసంఘటనను కాంగ్రెసును జాతీయఐక్యసంఘటనగా మార్చడానికి కావలసిన విధానమును పోరాటాన్ని చూపిస్తూ కార్మికకర్షకవర్గములోని పురోగాములకు రాజకీయప్రబోధము రాజకీయచైతన్యము కలిగిస్తూ వారినాయకత్వమును దృఢముగ మొనర్పడానికి నవశక్తి నూతనపంథాను ఆంధ్రరాష్ట్రమున చూపుగాక! ఈమార్గమును త్రొక్కునప్పుడు నేడు కాంగ్రెసునాయకత్వములోని మితవాదధోరణిని అతివాదులపైన సోషలిస్టులపైన దాడిని నిర్భయంగా నిర్మొగమాటంగా ఎత్తిచూపుగాక!

ఆంధ్రదేశానికి నవభావాలను నవ్యమార్గాలను చూపే నవశక్తిని యువజనులు, విద్యార్థులు, కార్మికకర్షకులు తగిన ఆదరణ అభిమానము చూపాలి.



నవశక్తి మన జాతీయ ఆర్థిక పోరాటాన్ని వృద్ధినొందించుగాక!

పి. సుందరయ్య.
కార్యదర్శి
ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ.

జమీందారులు
రైతుల ఆందోళన
భూమి సమస్య

చంద్రం

జమీందారులు తమ బలగాన్ని సమకూర్చుకొంటున్నారు. దేశమందంతటా రైతులలో కల్గినసంచలనంగాంచి, కాంగ్రెసు ఎన్నికలప్రణాళికలో రైతులకిచ్చినవాగ్దానాలు ఆచరణలో పెట్టుదురేమోనని, భీతిలి జమీందారులు సమాలోచనలుసాగించుచున్నారు. సంయుక్తరాష్ట్రాల్లో, ఒరిస్సాలో, బీహారులో వారు సభలుచేసి, కాంగ్రెసుమంత్రివర్గాలను, తమకు హితకరంగానట్టి, తమ వంశపారంపర్యా అధికారాలను తగ్గించునట్టి శాసనాలుచేసిన, అవసరమైతే సత్యాగ్రహమైనా చేస్తామని బెదరించుచున్నారు. అహా! వైపరీత్యం !! స్వాతంత్ర్యం కొరకు సత్యాగ్రహం సల్పినపుడు సామ్రాజ్యవాదులపక్క తాళంవేయుచు, శాసనోల్లంఘన్ని అరాజకోద్యమమని యీసడించి, శాంతిభద్రతల కాపాడుటకు (Law & order) తాము ఎల్లపుడూ సిద్ధమని సామ్రాజ్యవాదులకు బాసచేసిన ఆ జమీందారులే! నేడు తమ స్వార్థానికి, కించత్ నష్టం వచ్చుననగానే 'సత్యాగ్రహానికి' కాలు దువ్వుటకు తయారు! అయితే పరస్పర విరుద్ధంగా కాన్పించు యీవాదనలలోని మూలసూత్రం మాత్రం ఒక్కటియే. నాడు, నేడు వీరు ప్రజాసామాన్య శ్రమఫలితాన్ని దోచుకోడంలో సామ్రాజ్యవాదులతో భాగస్వాములే! అపుడు సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొంటున్న ప్రజలస్వాతంత్ర్యోద్యమానికి యిపుడు ప్రజలకు, రైతులకు తప్పనిసరిగా యివ్వాలిసిన అత్యవసర సంస్కరణాలకుకూడా వ్యతిరేకులీ జమీందారులు.

ఇక మదరాసు రాష్ట్రంలో ఎన్నికల వాగ్దానముల నమలుపరచుటలో కాంగ్రెసుమంత్రివర్గం వెనుకంజ అయిన జమీందారులు వెనుకంజకాదు. వారంతా పిఠాపురం రాజావారి ఆధిపత్యంక్రింద మద్రాసులో సమావేశమయ్యారు. అధ్యక్షులు, ప్రిభుత్వజమీందారీ విచారణసంఘంయెదుట, తమ తరపుసాక్ష్యాన్ని సిద్ధపరచాలని జమీందారులకు హెచ్చరిక చేశారు. కాంగ్రెసు ప్రభుత్వమైనా తమహక్కులకెట్టిలోటు రానియ్యదనే నమ్మకం వెల్లడించారు. అదే విషయమై వారిపత్రిక 'జనవాణి' ఎలక్షన్లకుముందు ఏవేవో చాలావాగ్దానాలు చేశారు. అదంతా ఎలెక్షనుయెత్తు..........యిపుడు అధికారానికి వచ్చారు. కాబట్టి అసంగతులన్నీ మరచి, అందరిహక్కులు. అంటే జమీందారుల హక్కులు కూడా రక్షించాలిసిన బాధ్యతవారిదేనంటూ, కాంగ్రెసు మంత్రివర్గానికి జోజోలు పాడుతూంది. దీనికి సరియైన సమాధానమివ్వాలంటే, ఎలక్షన్లముందునుంచి జరిగిన విశేషాలు, రైతాంగపరిస్థితులు నాడు, నేడు; యివ్వన్నీ ఒకసారి పర్యాలోకించాలి.

ఎలక్షన్లకు పూర్వం

ఇదివరకు ప్రజలకు బాధ్యతవహించని సామ్రాజ్యవాద ఉద్యోగులు, జస్టిసుమంత్రుల హయాములో, జమీందారులు, రైతులు తరతరాలనుండి సాగుచున్న భూములను, తమస్వాధీనం చేసుకున్నారు. ప్రతియెస్టేటు, ప్రతిజమీందారీ గ్రామచరిత్ర ఒకసారిపరికించితే, 30 సంవత్సరాలీమధ్యనే రైతులు వేలకొలదియెకరాలు కోల్పోయారనే సంగతి రుజువు పడుతుంది. అందు శిస్తులు, మగతాలు చెల్లించలేదని 'చేలో' చేర్చుకొన్న భూములున్నాయి. రైతులు కృషివలన సారవంతమై పండుతూంటే, ఆశజూపి, బెదరించి లాక్కొన్నభూములున్నాయి. జలాశయాలు బాగుచేయించక, తమ స్వంతభూముల సాగు పూర్తి అయినతర్వాతగాని నీరివ్వక పోవుటచే రైతులు మక్తాలు యివ్వలేక వదలుకొన్న భూములున్నాయి. అటుల భూమిఅంతా రైతులస్వాధీనం నుండి జమీందారుల పాలయింది. అపుడు రైతులు నోరుమెదల్పక తెల్లమొహాలువేసి. ప్రభుత్వం తమదికాదని నిస్పృహజెంది, జమీందారుకు వ్యతిరేకంగా నోరెత్తిన, వారికి అండగావచ్చు పోలీసుఉద్యోగులకు ఝడిసి, పూర్వజన్మఫలితమని వేదాంతంలో సమాధానపడ్డారు.

ఎలక్షను దినాల్లో:—

ఎలెక్షను దినాల్లో, సోషలిస్టులు, యువజనులు. అన్నిస్థలాలలోను, కాంగ్రెసుకు ఎదురుగా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో జమీందారులు పోటీచేస్తూన్న స్థలాలలో కాంగ్రెసు నాయకులునూ జమీందారీ విధానానికి వ్యతిరేకంగా తీవ్రమైనప్రచారం సాగించారు. రైతుపాటలు, సోషలిస్టుయువజనుల, దిగ్దంతరాలు తల్లడిల్లచేసే ఆ, "ఎగరాలి ఎగరాలి మన ఎర్రజెండా" "మాకొద్దీజమీందార్ల పొందు" అనేపాటలు, "జమీందారీవిధానం నశించాలి." "విప్లవము వర్ధిల్లాలి" అనే నినాదాలు మిన్నుముట్టాయి. వానిఫలితమే ఏనాడూ జమీందారుకు షాహుకారుకు ఎదురాడని రైతులు. కూలీలు, పల్లెప్రజలు వారికివ్యతిరేకంగా కాంగ్రెసుకు ఓటుచేశారు. కాంగ్రెసునాయకులేమిచెప్పినా, అంగీకరించకపోయినా, సోషలిస్టుభావాలు ప్రతిధ్వనింపజేసిన, యువకుల వాలంటీరుల గొంతుధ్వనులకు. కర్షకుల హృదయ తంతులు స్పందించినాయనుట సత్యము. తామూమనుజులమని, తమలోనూ శక్తి వుందని నమ్మకమేర్పడింది.

నేడో ?

దానిఫలితమే నేడు ఎల్లెడలగాంచుచున్న విజృంభణ. రైతులకు స్వరాజ్యమంటే భూమితృష్ణతీరుట, ఆకలితీరుట. అందుకే వారు కాంగ్రెసుకు ఓటిచ్చారు: కాంగ్రెసువిజయానికి సంతసించారు. తమస్నేహితుల ప్రభుత్వమని ఆశ; జమీందారులను తిన్నదంతా కక్కమంటున్నారు. నాడు జమీందారులు సామ్రాజ్యవాదుల అండతో లాక్కొన్నారు; రైతులనుండి భూములు: నేడు రైతులు తమ ప్రభుత్వం (కాంగ్రెసు) అధికారంలోకి వచ్చిందనే నమ్మకంతో "ముందుకు సాగుదాం, పదరా" అంటున్నారు. ఇదివరకు సామ్రాజ్యవాదులచే చేయబడిన శాసనాల (Law) క్రింద వారికి వచ్చేలాభంలేదు. అందుకే జమీందారులు, ముఖాసాదారులు, ఎన్నడు కోటలుదాటి ఎరుగనివారు, నేడు పిటీషన్లతో పశ్చిమ క్రిష్ణా, తూ. గోదావరి (నేనెరిగినంతవరకు) జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షుల వద్దకు వస్తున్నారు. వారు "రైతులతో మాకేంతగవు లేదు. ఎస్టేటుల్యాండు అక్టుక్రింద మాకున్న అధికారాల జోలికిమాత్రం రావద్దంటున్నారు. "ఇలాంటివిషయమై మొఖాసాదార్లు పశ్చిమ క్రిష్ణా కాంగ్రెసు అధ్యక్షులుపేట బాపయ్యగారివద్దకు రాయభారం వచ్చినపుడు నేను హాజరుగావున్నాను.

కర్షకసమస్య నానాటికి తీవ్రరూపం దాలుస్తూవుంది. ఇప్పటిస్థితి యిలాగే వుండాలంటే (Status quio) లాభంలేదు. ప్రపంచముముందుకు సాగుతూంటే "నేనిలచినచోటే వుంటాసంటే" అభివృద్ధి నిరోధకుల క్యాంపులోకలసిపోతారు. కాంగ్రెసు మంత్రులు ప్రజలు తమకంటే ఎన్నోరెట్లు ముందున్నారనే సంగతిగ్రహించాలి.

రెండే మార్గాలు.

కాంగ్రెసుమంత్రులు తమకు చిక్కులు కల్పించుచున్నారని దేశమంతటా కార్మికకర్షకులలో సంచలనం గాంచి సమ్మెలు చేయించుచున్నారని, సోషలిష్టులను నిందించిన లాభంలేదు. ఒకరు ప్రోత్సహించిన కార్మికులు పొట్టకట్టుకొని సమ్మెచేయరు. కర్షకులు జమీందారు చేలోపంట చేలోనే ఒదిగవిడువరు (తూర్పుగోదావరి కేశనకుర్రు, వగైరా గ్రామాల్లో అట్లు జరిగింది) తమకష్టఫలితం తమకు చేరుట లేదనే సంగతి తెలసినపుడే అటులచేస్తారు.

ఎంతకాలం అసహాయకత్వం, మూఢనమ్మకాలవల్ల తమకష్టాలు పోవడం సంభవమనే ఆశలేక నిస్పృహులుగా వున్నారో, అంతకాలం జమీందారీప్రభ చలామణి అయింది. ఇష్టమొచ్చినటుల బండినడిచింది. నేడో? రైతులుమేల్కొన్నారు. తమసంగతులు విచారించేవాళ్ళు కష్టాల మూలకారణాన్ని అన్వేషించేవాళ్లు, రైతుసంఘాలు, సోషలిష్టులువారిమధ్య ఎపుడు కల్పించారో, నాటినుండి వారు తమశక్తిని తెలిసికొన్నారు. ఉత్సాహజ్వాలలు లేచాయి. కష్టాలనెదుర్కొన సిద్ధపడుచున్నారు. వారికోర్కెలు కొంతవరకైనా తీర్చితే యీఅగ్ని చల్లారుతుంది. అందుకు రైతులదిగువ కనీసపుకోర్కెలైనా తీర్చాలి.

1. భూములలోని చెట్లు ఎస్టేటుల్యాండుఆక్టు పూర్వపువి తరువాతవి కూడా రైతులవేనని అంగీకరించుట.

2. జమీందారు న్యాయమైన శిస్తును (అవిఏసందర్భములోనూ రైత్వారీప్రాంత శిస్తును మించివుండరాదు) వసూలుచేయు యేజెంటు మాత్రమేనని భూమిస్వాధీనపుహక్కు రైతుదేనని స్థిరపరుచుట.

3. బకాయీలక్రిందగాని, జబర్దస్తీవల్లగాని యిదివరకు జమీందారులు రైతులనుండి లాక్కొన్న భూమిని రైతులకిచ్చుట.

4. శిస్తు, మక్తా బకాయీలన్నీ రద్దుచేయుట.

(13 వ పేజీ చూడుడు)

మద్రాసు వ్యవసాయదార్ల ఋణపరిహార చట్టం

- అక్టోబరు 1 వ తేదీకి దిగబడిన వడ్డీలు రద్దు
- తెచ్చుకొన్న అసలుకు రెట్టింపు చెల్లించిన బాకీ రద్దు
- ఇకముందు నూటికి 6 కు మించిన వడ్డీలు చెల్లవు

ప్రధాన జీవనోపాధిఅయిన వ్యవసాయమునకు ఆధారమైన ఋణములచే కృంగిపోయిన, వ్యవసాయదారుల దుస్థితిని తొలగించుటకు యీక్రింది చిత్తు చట్టమును మద్రాసుప్రభుత్వము ప్రకటించినది.

బిల్లులోని ముఖ్యాంశములు

1. 1937 సం॥ అక్టోబరు 1 తారీఖునాటికి వ్యవసాయదార్ల ఋణములపై కట్టకుండ మిగిలియున్న వడ్డీలు యావత్తు రద్దుచేయబడును. అసలుగాని, ఆ తేదినాటికి అసలులో నిలచియున్న భాగముగాని వ్యవసాయదారుడు చెల్లించ వలసియుండును.

2. ఒక ఋణముపై వడ్డీ నూటికి 9 కంటె యెక్కువ యున్నపుడుగాని, కాంపౌండువడ్డీ యున్నపుడుగాని అసలుకు రెట్టింపు (వడ్డీక్రింద, అసలుక్రింద చేరి) చెల్లించియుండిన అట్టిఋణము రద్దుఅగును.

ఉదాహరణ:—

ఒక ఋణముపై వడ్డీ నూటికి 9. అనగా నూటికి నెలకు రు 0-12-0 కు మించిగాని లేక, కాంపౌండు వడ్డీయున్న కేసులో ఋణస్తుడు తాను మొట్టమొదట తెచ్చుకొన్న అసలుకు రెట్టింపు అనగా మొదట రు 100 అప్పుతెచ్చుకొనియుండి యిదివరకే రు 200 లు అంతకుఎక్కువ చెల్లించి యుండినచో, యిపుడు మిగిలియున్న బాకీ అసలు వడ్డీకూడా మొత్తం రద్దుచేయబడును.

3. ఒకఋణముపై నూటికి 9 కంటె యెక్కువ వడ్డీగాని, కాంపౌండు వడ్డీగాని లేక అపరాధపు వడ్డీగాని యుండి ఋణగ్రహీత చెల్లించినది (అసలుక్రింద, వడ్డీక్రిందచేరి) అసలుకు రెట్టింపు తక్కువగానున్నపుడు, చెల్లించిన మొత్తమునకును అసలుకు రెట్టింపునకునుగల వ్యత్యాసముగాని లేక అసలుగాని, (ఏది తక్కువయున్న అది) చెల్లించిన ఋణము రద్దు అగును.

ఉదాహరణ:—

ఒక బాకీదారు మొదటతెచ్చుకొన్న అసలు రు 100 అయివుండి యిప్పటికి రు 150 చెల్లించియున్నపుడు, అసలుకు రెట్టింపు అనగా రు 200 లకు చెల్లించిన మొత్తమునకు భేదముగాని, లేక అసలుగాని (తక్కువైన మొత్తాన్ని) అనగా 200-150= రు 50 లు అసలు మొత్తం నూటికన్న తక్కువగాన చెల్లించిన బాకీ రద్దగును.

ఇదేరకం కేసులో బాకీదారు రు 50 లే చెల్లించియుండిన, రెట్టింపుకు చెల్లించిన మొత్తానికి భేదం అనగా 200-50=రు 150 లేక అసలు నూరురూపాయలు, వీనిలో అసలు రు 100 లే తక్కువ మొత్తంగాన అది చెల్లించిన బాకీమొత్తంరద్దుచేయబడును.

* * *

10. పైక్లాజుల ననుసరించి తగ్గించబడిన, మిగిలిన అప్పులపై 1 వ అక్టోబరు 1937 నుండి ఏడాదికి నూటికి 6 సింపిల్ వడ్డీకి మించి ఏసందర్భములోను ఉండరాదు.

11. ఈ అక్టుఆచరణలోనికి వచ్చిన తరువాత వ్యవసాయదారుడు తెచ్చుకొను ఏ అప్పుపైన 100 కి సంవత్సరానికి 6 సింపిల్ వడ్డీనిమించి యుండరాదు.

అయితే రాష్ట్రప్రభుత్వము, గెజటులో ప్రకటించుటద్వారా యీరేటు సమయాన్నిబట్టి మార్చుచుండవచ్చును.

జమీందారీ సిస్తు మక్తా బకాయిలు.

12. 1908 సం॥ మద్రాసు ఎస్టేటుల్యాండు ఆక్టుప్రకారము భూస్వామి యైనట్టి లేక జిరాయితీదారుక్రింద కవులుదారైనట్టి వానికి ఒకవ్యవసాయదారునిచే చెల్లింపబడవలసినశిస్తు 1345 ఫసలీకిన్ని, (1935)తత్పూర్వపుఫసలీలకున్ను బకాయిపడి యీఆక్టు అమలులోనికి వచ్చిన తేదినాటికి బాకీగా లెక్కతేలియున్న యెడల, సదరుశిస్తు నిల్వబాకీగాయుండి నప్పటికిని, లేక అట్టిబాకీకి డిక్రీపొందబడినప్పటికిని ఆబాకీఅంతయును రద్దుచేయుబడినట్లే భావింపబడవలయును.

అయితే ఈఆక్టు అమలులోనికి వచ్చిన 15 మాసములలోపల1346-1347 ఫసలీల(1936-1937) బాపతు శిస్తుబకాయిలకు రైతుపూర్తిగా చెల్లింపనియెడల, సదరు 1346, 1347 ఫసలీల వెరశి బకాయిలో ఏవంతుభాగమును అతడుచెల్లించునో ఆవంతుప్రకారమే 1345 ఫసలీతాలూకున్న తత్పూర్వపు ఫసలీలతాలూకున్న శిస్తు బకాయిలలో కూడ రద్దు అయినట్లెంచబడును.

ఉదాహరణ:—

ఒక వ్యవసాయదారుడు జమీందారుకు 1345 ఫసలీ అంతకు పూర్వం కలసి యివ్వతేలిన బకాయి రు 400 అనుకుందాము. 1346-47 ఫసలీలల్లో అతడు జమీందారుకు ముక్తా రు 200 లు చెల్లించవలసియున్నాడనుకొందాము. రెండుయేండ్ల మక్తా రు 200 పూర్తిగా చెల్లించిన వెనుకటి బకాయి మొత్తం రు 400 రద్దు అవుతుంది. లేక సగం రు 100 లు చెల్లించిన బకాయిలో సగం రు 200 లు రద్దుఅవుతుంది. రు 50 లు చెల్లించిన నాలుగోవంతు బకాయి రు 100 లు రద్దు అవుతుంది. అసలుయివ్వలేకపోతే బకాయి రు 400, 46, 47 (1936-1937) మక్తా రు 200 మొత్తం రు 600 జమీందారుకు బాకీపడియే వుంటాడు.

13. కోర్టులలో డిక్రీలయివున్న బాకీలు, ఋణస్తుడు అప్లికేషను పెట్టుకొన్నయెడల, డిక్రీమొత్తములు ఈ అక్టుననుసరించి తగ్గించబడును.

అయితే ఋణదాతకయిన కోర్టుఖర్చులు బాకీదారు పూర్తిగా చెల్లించవలయును.

(ఇన్‌ఫర్‌మేషన్ మంత్రిగారు, "ఈఅక్టు అమలులోనికి వస్తుందని అక్రమంగా కోర్టుల కెక్కుచున్న ఋణదాతల ఖర్చులుకూడ పైవిధంగా తగ్గించబడును. అంటే 1938 ఏప్రిల్ 1 వ తేదీ లోపల కాలదోషంపట్టు పత్రాలపై పొందిన డిక్రీలకు తప్ప తక్కినవాటికి యీఖర్చులు యిప్పించు మినహాయింపు వర్తించదని ప్రకటించారు.)

14. డిక్రీని అమలుజరుపుచున్న కోర్టు అప్లికేషను పెట్టినచో, డిక్రీయిచ్చిన కోర్టు 13 సెక్షను ననుసరించి తగ్గించువరకు లేదా పరిష్కారము చేయువరకు, డిక్రీ అమలును ఆపు చేయవలెను.

15. ఈ చట్టం శాసనమయ్యేలోపల ఇన్‌సాల్వెంటుగా ప్రకటింపబడిన వ్యక్తి అప్పులకు ఈ శాసనము ఏవిధముగాను అనువర్తించదు.

16. అక్టోబరు 1937 తేదీగాని తరువాతగాని ఏడిక్రీ అయిన అమలు జరుపుటలో, ఒక వ్యవసాయదారుని స్థిరాస్తి వేలం వేయబడినచో, యీ ఆక్టుప్రకారము బాకీదారు యివ్వతేలిన మొత్తమునకు పైగా వసూలును ఋణదాత తిరిగి బాకీదారున కిచ్చునటుల ఆర్డరివ్వవచ్చును.

17. 1 వ అక్టోబరుగాని తరువాతగాని వేలంలో కొని వేయబడిన స్థిరాస్తితాలూకు బాకీదారు వ్యవసాయదారుడైనచో, 90 దినాల్లో దావా చేసినచో, కోర్టు వేలము రద్దుచేయవచ్చును.

18. విక్రయమురద్దు చేయబడినపుడు ఆస్తికొన్న ఆసామి ఋణదాతకానిచో డబ్బుతిరిగి, పూర్తిగా యిచ్చివేయబడాలి. కాని పాండేజీయివ్వబడదు.

19. పై 17 వ సెక్షనుప్రకారం ఋణదాత జరిపిన విక్రయము రద్దుచేయబడిన సందర్భములో యీఆక్టు ననుసరించి ఋణదాతకు రావలసిన బాకీనెగబెట్టుటకు బాకీదారుడు చేయు అన్యాక్రాంతములు చెల్లనేరవు.

వ్యవసాయదారుడు—నిర్వచనము.

వ్యవసాయదారుడనగా—

(a) మద్రాసురాష్ట్రములో, మునిసిపిల్ కాంటోన్మెంటు సరిహద్దుల వెలుపల, రాష్ట్రప్రభుత్వముచే భూశిస్తు విధింపబడు భూమియందు అమ్మకొను హక్కుగలవాడుగాని

(b) లేక అట్టిభూమిలో హక్కుగలిగియున్న మద్రాసుఎస్టేటు ల్యాండు అక్టుక్రింద భూస్వామి క్రింద మక్తాదారుగాని, రైతుగాని

(c) లేక మలబారు టెనెన్సీ అక్టుక్రింద అట్టి హక్కును కల్గియున్నవారుగాని

(d) లేక పై ఎ, బి, సి. సెక్షనుక్రిందకువచ్చువారి నుండి భూమిని కౌలుకు పుచ్చుకొన్నవారు.

మినహాయింపులు

అయితే అట్టివారిలో యీక్రిందివారు వ్యవసాయదారులుగా పరిగణింపబడుటకు అనర్హులు.

(a) 1938 సం॥ తో అంతమయే క్రిందటి మూడు సంవత్సరాల్లో, ఏసంవత్సరమైనా రాబడిపన్ను (Incometax) చెల్లించినవారు.

(b) మునిసిపాలిటీలలో సంవత్సరానికి రూపాయికి మించిన వృత్తిపన్ను చెల్లించువారు.

(c) 1933 మార్చి 31 తో అంతమయ్యే రెండుసంవత్సరాల్లో, మునిసిపాలిటీలలో సంవత్సరానికి రు 600 అద్దెవచ్చు యిండ్లు భూములు కలిగి వున్నవారుగాని

(d) 1908 మద్రాసు ఎస్టేటుల్యాండ్ అక్టుక్రింద రు 500 పేష్‌కష్ గాని, రు 100 క్విట్‌రెంటుగాని, మలబారు టెనెన్సీఅక్టుక్రింద ప్రభుత్వానికి రు 500 భూమిశిస్తు చెల్లించువారు.

అసహ్యమైన పెళ్లి

"రాజ్యం"

"హా! దైవమా! పరపురుషస్పర్శచే నాదేహం పతితం కావలసిందేనా? ఎంతదౌర్భాగ్యురాలను!" అని సీత వెర్రికేకలు వేసి మూర్ఛిల్లెను. గర్భాదానపుగదిలో జరిగిన యీ వైపరీత్యమునకు హడలి బేజారెత్తి సారధి తలుపులు బార్లాతీసి బయటకు పరుగిడెను.

కూతురుయొక్క అఘాయిత్యాన్ని చూచి నలుగురిలో యిట్లు నగుబాటైనందుకు దుఃఖంలో లక్ష్మి కృంగిపోయెను. శుభకార్యమును చూడవచ్చినబంధుమిత్రులు విస్మితులైపోయిరి. భర్తయే "పరపురుషుడా"! ఏమియీ ఘోరము? నాలుగోఫారం దాకా చదివిన నీమాలచదువు (యింగ్లీషు) యిలా పరిణమించదూ మరి? అని గేలిచేసేరు ఎదుటనే అచ్చటచేరిన పెద్దమనుష్యులు. పెండ్లికొడుకుతండ్రి అవమానాగ్నిలో భగ్గనమండిపడ్డాడు. "ఎంతకానాచివే"! సీత పేరుకు చెరిచిన చుప్పనాతివే అని తలుపుసందులనుండి గదిలోనివేడుకను చూడవచ్చిన అమ్మలక్కలు అనేకవిధముల ఆడిపోసేరు. ఈగందరగోళంలో లాయరు కృష్ణమూర్తి "బావగారూ! కోప్పడకండి. ఈమధ్య మాసీతకు హిస్టీరియా జబ్బు ప్రవేశించింది. ఆఆవేశం వచ్చినప్పుడు ఒళ్ళు తెలియదు. అట్టి ఉన్మాదావస్థలో నున్నదిప్పుడు. మూర్ఛవచ్చినప్పుడాడినమాటలకు మీరు కుపితులగుట న్యాయమా?" యని హేతుయుక్తంగా వాదించి శాంతింపుడని వేడెను. లాయరుగారి మాటలలో వద్దాయి వియ్యంకులు లక్ష్మీనారాయణగారు. ఇంకో ముహూర్తం నిశ్చయిస్తామన్నారు పునస్సంధానానికి. దక్షిణలు మరొకమారు ముడతాయికదా అని భూసురోత్తములు ఆశీర్వదించి వెళ్ళిపోయారు.

"మూర్ఛరోగమా!! కాదు కాదు—అది రోగమే కాదు—శారీరకమసలేకాదు. దానిమనస్సులో నేదో జెంగ వుంది. "ఒళ్ళు తెలియని మాటలా?" కాదు— ముమ్మాటికిని కాదు. ఒళ్ళుపూర్తిగా తెలిసిన మాటలవి. అగ్నిసాక్షిగా పెళ్ళియాడిన నేను ఆమెకు "పరపురుషుణ్ణా"? పిచ్చెత్తిందా ఆమెకు? లేదు— నాకెత్తింది పిచ్చి. బహుశః నన్నామె ప్రేమించియుండలేదేమో! ఇదే నిజమయితే నేను పరపురుషుణ్ణే కదూ! హృదయం హరించినవాడే హృదయేశుడు— హరించనివాడు పరాయివాడే. అవును: తప్పక పరాయివాడే. కాని నన్నామె యెందుకు పెళ్ళాడాలి? పెళ్ళాడుమని నేనేమైనా నిర్బంధం చేశానా? అంతమందిలో నన్నవమానిస్తుందా? హా! సీత? నాసర్వస్వ నిక్షేపంగా ప్రేమ కిదియా ప్రతిఫలము? ఈవిధంగా సారధి పరితాపాగ్నిచే దందహ్యమానమానసుడై పోయాడు. కన్నీళ్ళు జలజల రాలినాయి. చెట్టునేను నరికినట్లు కుర్చీలో కూలిపోయాడు. కన్నీటిబొట్లు అతనిహృదయమాలిన్యాన్ని పూర్తిగా కడిగివేశాయి. యెంతో కాలంనుండి మనస్సును వేధించుచున్న చిక్కు సమస్య తీరిపోయినట్లు లేచి కూర్చొని "ఆ! తెలిసింది! సీత యెవ్వరినో ప్రేమించియుండాలి. కాని దౌర్భాగ్యపు తండ్రి నాకిచ్చి కట్టబెట్టియుండాలి. పాపం! సీతగొంతుక కోసేశాడు పాపాత్ముడు కృష్ణమూర్తి పంతులు" అని ఆవేదన పడుతూ మళ్ళీ మంచముపై కూలిపోయాడు సారధి.

ఏమిటింకా మరిచిపోలేదా? బాగాలేదుసుమా? ఆడదానిలాగు అధైర్యంతోను బెంగతోను ఇట్టా అస్తమానూ ఆలోచిస్తూ ఏకాంతంగా కూచోవడం బాగులేదుసుమా!" అంటూ ఆలింగనం చేసుకొన్నాడు ఆంజనేయులు సారధిని. చటాలున లేచి "సంఘంపై కక్ష సాధిస్తా" నన్నాడు.

"సంఘం యేంచేసింది? నిన్ను ప్రారబ్ధం కాని" అన్నాడు అంజయ్య. "సీతకు పెళ్ళిచేస్తా చూడు!" అన్నాడు సారధి ఆర్భాటంతో.

"పెళ్లా? గర్భాధానమా? పిచ్చెత్తిందా నీకు?" అంటూ పక్కున నవ్వేడంజయ్య.

"నాకు కాదు పిచ్చి నీకు—నీసంఘానికెత్తింది పిచ్చి" అని చిందులు తొక్కేడు సారధి.

నీమాటలు నాకేమీ అర్థం కావడం లేదు—సీత సంగతి మరచిపో—దుఃఖాన్ని దిగమ్రింగు" అని సారధిని గట్టిగా కౌగలించుకొన్నాడు అంజయ్య.

"ఇదిగో! అంజీ! శపథం చేస్తున్నా నా పెళ్ళానికి పెళ్ళి. సీత యెవరిని నిజంగా ప్రేమించిందో చెప్పు; వాడికీ సీతకీ పెళ్ళిచేస్తా?" అన్నాడు సారధి ఆవేశంతో—

"ఉత్తరమండీ" అని పోష్టుజవాను కేక గుమ్మంలో వినపడింది. పరుగునవెళ్ళి అంజయ్య కవరొకటి తీసుకువచ్చాడు. "ఇదిగో! బెజవాడముద్ర వుంది— బహుశః మీమామగారు తిరిగి ముహూర్తాన్ని గుర్తిచ్చి వ్రాసేడు కాబోలు!" అని ఫర్ చించేడు కవరు. అడుగున సంతకం 'సీత' అని వుంది. "సీత వ్రాసింది. యిదిగో" అని సారధిచేతిలో పెట్టేడు. సారధిహస్తం కంపించింది. పాణి వణికింది. ఈక్రిందివిధంగా వ్రాసింది సీత.

"ప్రియమైన సారధిగారూ! ఆ రాత్రి నాయొక్క అవమానకర ప్రవర్తనకు హృదయపూర్వకముగా మన్నించండి. మీకు నాయందు గాఢానురాగమున్నదని నాకు తెలుసు. రెండేళ్ళనుండి మీరు నాకుపంపుచున్న ప్రేమపూరిత లేఖలను గాంచినపుడు నేను మీవిషయమై యెంత ఆవేదన పడుచుంటినో పరమేశ్వరునికే యెరుక. కాని ఒక్కదానికైనా నేను మీకు జవాబు వ్రాసియుండలేదు. కొత్తపెళ్ళికూతురు సిగ్గుచే వ్రాసియుండలేదని మీరనుకొనియుందురు. కాని అది నిజముకాదు. నిర్మొహమాటంగా వ్రాయుని లేఖకు మన్నింపుడు. నేను హృదయపూర్వకముగా పెండ్లియాడలేదు. అప్పుడు నేను నాలుగోఫారం చదువుతున్నానన్న మీకు తెలుసు. కేవలం పూర్వాచార పరాయణులమధ్య నేను పెరిగియుండలేదు. కాని నవనాగరికతలోను పెరిగియుండలేదు. మొదటినుంచీ నాతల్లిదండ్రులు నిర్ణయించిన వరునే నేను హృదయపూర్వకముగా ప్రేమించి పూజించి, అలాగే నిన్నే దైవముగాభావించి ఆనందాబ్ధి నోలలాడెడిదానను. లేక అంగ్లవిద్యాధిక్యపాణిగ్రహీతయైన నవనాగరికురాలనైయున్న తల్లిదండ్రుల నే కాదు ప్రపంచమునంతను కాదని నాహృదయమును హరించిన వానినే పెండ్లాడి పరమసుఖమును బడసెడిదానను. కాని నేను రెంటికి జెడినరేవడను. తల్లిదండ్రుల ధిక్కరింపజాలక మనసారప్రేమించిన మానధనునికి ద్రోహము సలిపితిని. మిమ్ము పెళ్లాడి మీప్రతిష్టను మంటగల్పితిని. కాటికి కాలుచాచుకొనియున్న మా నాయనమ్మ నా వివాహమహోత్సవము కన్నుల పండువగా గాంచి పరమపదము చేయవలెనని ఆశపడి పట్టుపడితే మా అమ్మయు మీ ఆస్తినిచూచి మా నాన్నయు నన్నీ బలవంతపు పరిణయమునకు బలివేసిరి. దుర్బల హృదయనై, అభాగ్యురాలనై, పిరికిపందనై నేనిట్లు చిక్కుకొంటిని. మీ సౌఖ్యమును నాశన మొనర్చితిని. మీ వుదారహృదయమునకు మీపరిపూర్ణప్రేమకు యివే నాజోహారులు. మిమ్ములను ప్రేమించుటకు మిమ్ములనే పతిగా భావించుటకు నేనెంత ప్రయత్నించితినో దైవమెఱుంగును: కాని అది అసంభవమైనది.

సారధిగారూ; ఈఅభాగ్యురాలిని ఈద్రోహిని, మీవుదార హృదయముతో క్షమింపుడు. నాకంటె అనేకవిధముల గుణవతియగు కన్య నీహృదయమును హరించి మీ పాణిగ్రహణమొనర్చి మిమ్ముల సుఖపెట్టునుగాకయని సర్వేశ్వరుని ప్రార్థించెదను. నన్ను మరచిపొండు. నమస్కారము.

ఇట్లు,
సోదరి సీత.

పరా:— నేను ఏదో ఆశ్రమంలో చేరి సేవచేస్తూ జీవిస్తాను. "అసాధ్యమసాధ్యము"— నాహృదయమును సీతదక్క అన్యులెవ్వరును హరింపజాలరు. అంజీ! చెప్పుము. సీతప్రియు డెవ్వడు? యని సారధి వేగిరపడెను.

"చిరకాలమునుండి జైలులో మగ్గుచున్న సుప్రసిద్ధ దేశభక్తుడగు రామారావు సీతకు ప్రియుడని విన్నాను," అన్నాడంజయ్య.

* * * * * * * *

"ఇదేమి కలయా! భ్రాంతియా? యింకా 18 మాసములు గడవుండగానే నాకు విడుదలయా? నిజమేనాండి." అన్నాడు రామారావు జైలులో. అవును నిజమే! ఇదిగో ఆర్డరు "యిద్దరు సుందరయువకులు పుష్పమాలలతో వేచియున్నారు మీకొఱకు గేటువద్ద, తిరిగి రాకండే జైలుకు" అన్నాడు జైలర్.

సుందరయువకు లెవ్వరైయుంటారని రాముని కదే ఆలోచన. ఇనుపకటకటాల వెనుక బంధింపబడియున్న రాముని హృదయఫలకమున చిత్రింపబడియున్న ప్రేమముద్దు మోమొక్కటియే. కాని ఆముద్దుమోమిప్పుడన్యాకాంతమై పోయినది. సీతనగూర్చి చింతించి చింతించి చిక్కి శల్యమైపోయాడు రాముడు. విడుదలసుఖమును పొందిన వానిముఖముననుండు ఆనందమాతని మోమున కనబడుటలేదు. ఎట్టో జైలుగేటు దాటినాడు. చిరునవ్వుతో సారధి తన పెళ్లాముయొక్క ప్రియుని కంఠాన్ని పుష్పమాల వేశాడు. చిరకాలమిత్రుని వలె అంజయ్య ఆలింగనలో రాముని బంధించివేశాడు. కలయా? భ్రాంతియా అని తెల్లపోయాడు రాముడు. గద్గదస్వరములతో "అన్నలారా! మీ ప్రేమకు వందనాలు, కాని మీరెవ్వరో నాకుజ్ఞాపకంలేదు. మన్నించి సెలవిండు" అన్నాడు రాముడు.

"నేను నీ ప్రియురాలి సోదరుడను కాను బావను." అన్నాడు సారధి మందహాసముతో. "నే నాతనికి పాణిసఖుడను." అన్నాడు అంజయ్య ఆప్యాయముతో.

(11 వ పేజీ 3 వ కాలం చూడుడు)

నేటి ప్రపంచం

* చైనా జపాను సమస్య
* ఇతర సామ్రాజ్యాల వైఖరి
* బ్రిటను ద్రోహం
* ఫేసిస్టు ముఠా

చైనా జపాను సమస్య

నేటిప్రపంచాన్ని అవలోకించేటప్పుడు మొదట చైనా—జపానుయుద్ధరంగం కన్పడుతుంది ప్రకటించకుండానే జపాన్ యుద్ధం ప్రారంభించింది. ఈ మూడునెలలలోను ఎన్నోనగరాలను ధ్వంసంచేసింది. అమాయక ప్రజలపై బాంబులవిసరింది. ఈ మారణయజ్ఞానికి ఎంతోమంది పసిపాపలు స్త్రీలు—వృద్ధులు సహితం బలిఅయ్యారు. ఒక్క చైనాదేశస్తులే గాదు. జపాను సైనికు లెంతమంది మరణించలేదు? ఎవరికోసం? వారికే తెలియదు. దేశమని—మాతృసేవయని కడుపుకక్కుర్తికి సైన్యంలో చేరిన నిర్భాగ్యులను చైనాపైకి ఉసికొల్పారు. ఈనాడు జపాన్ జయించితే మామూలు సైనికులకు ఒరిగేదేమిటి? వాళ్లజీతాలు హెచ్చవు; పెళ్లాంబిడ్డల పస్తులు పోవు. పోతే మార్కెట్లు సంపాదించుకొన్న ధనికులకి— వ్యాపారస్తులకు మంచిగిట్టుబాటవుతుంది. చైనాను దోపిడిచేసి ఇచ్చినందుకు ఫలితంగా మిలిటరీ యధికారులకు మంచిమంచి గౌరవాలు—జీతాలు—పదవులు లభిస్తాయి. మాసామ్రాజ్యము— సామ్రాజ్యమంటూ రాజులు—మహారాజులు ప్రగల్భాలు కొట్టుకుంటారు. తరతరాలనుండి వచ్చే తమనిరంకుశప్రభుత్వాన్ని గట్టిగా నిలబెట్టుకొంటానికి యత్నిస్తారు. నేడు జపాన్ యుద్ధంచేస్తున్నదంటే— ఆరాక్షసకృత్యాలకు జపాన్‌ప్రజలంతా బాధ్యులా? యుద్ధాలను ప్రేరేపించేవారే దీనికి బాధ్యులు.

యుద్ధాలకోసం తహతహలాడేది పెట్టుబడిదారులు—సామ్రాజ్యవాదులు.

"మనపరిశ్రమలలో తయారైన వస్తువులన్నీ కొనడానికీ; మనకు ముడివస్తువులు సప్లైచేయడానికీ ఒక బానిసదేశం కావాలి. వాళ్ల ముడివస్తువుల్ని దోపిడిచేద్దాం మనవస్తువుల్ని వాళ్లకంట్లగడదాం." ఇవీ పెట్టుబడిదారుల ఉద్దేశ్యాలు. ఇలాంటి పెట్టుబడిదారుల ప్రతినిధులే రాజ్యాలను ఏలుతూ ఉంటారు. ఒకరాజ్యంక్రింద కొన్ని బానిసదేశాలను లేక వలసదేశాలను కల్గిఉంటేం అది సామ్రాజ్యం అవుతుంది. అలాంటి సామ్రాజ్యాన్ని రక్షించేవారు ఇంకా వి స్తీర్ణంచేయదలిచేవారూ సామ్రాజ్యవాదులు. ఇపుడు సామ్రాజ్యవాదులు పెట్టుబడిదారులు యుద్ధాలు ఎందుకు ప్రేరేపిస్తారో తెలిసిందికాదూ? స్వార్థం! స్వార్థం!!

బ్రిటిష్‌సామ్రాజ్యానికి ఇండియా, కెనడా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా మొదలైన వలసదేశాలున్నాయి. ఫ్రెంచిసామ్రాజ్యానికి ఇండోచైనా, మొరాకో, మొదలైనవి ఉన్నాయి. అమెరికాకు ఫిలిప్పైన్ ఉంది. జర్మనీకి ప్రపంచయుద్ధంలో ఉన్నవలసదేశాలన్నీ పోయాయి. మళ్లాక్లావాలని గోలపెడుతుంది. మొన్నమొన్ననే ఇటలీ అబిసీనియాను సంపాదించింది. ఇక జపాన్‌కు...

జపాన్‌కు కొరియా ఉంది. కాని దానితో సంతృప్తిపడలేదు. చైనాపైబడి విరుచుకుతినసాగింది. 1895 లో ఫార్మోసారాష్ట్రాన్ని పట్టుకొని కొంతడబ్బు గుంజింది. 1904లో క్వాంటాగు ఆక్రమించి భూమి లాగింది. ఈ జార్‌చక్రవర్తులనుండి దక్షిణమంచూరియా రైల్వేలాగింది. 1931 లో ఈశాన్యభాగమందలి మూడురాష్ట్రాలను కాజేశింది. 1933 లో జేహోల్—హూపై— మొదలైన రాష్ట్రాలను—అంటే మంచూరియాను దిగమ్రింగింది. మళ్ళా నేడు బాంబులతో— మారణయంత్రాలతో చైనాలో చొచ్చుకుపోతోంది.

నాంకింగ్‌పతనం నేడా రేపా అంటున్నది. జపానుతుపాకుగుండ్లకు బాంబులకు మామాంసం రక్తం అడ్డువేసి రక్షిస్తామంటూ నాంకింగ్ సైనికనాయకుడు టాంగ్-చెంగ్-కీ ప్రకటించాడు. కాని ఒకప్రక్క ఆయుధసంపత్తి— ఫేసిస్టుసహాయంగల జపాన్ మరొకప్రక్క— ఆయుధాలులేని— మారణయంత్రాలులేని చైనా రక్షించుకోటం— మేమా అమంగళవాక్యాన్ని ఉచ్చరించడానికి వెనుదీసినా జయించడం కష్టం.

ఇతరసామ్రాజ్యాలవైఖరి

ఇట్టి నిస్సహాయదేశానికి సహాయం అంటూ చైనా 'మీరు, 'మీరు' అని ప్రార్థించింది. కాని ఒకరికీ ధైర్యంలేదు. నానాజాతినపుంసకత్వం ఎపుడో బయటపడింది. ఫ్రాన్సు బ్రిటన్ అమెరికాసామ్రాజ్యాలు అపడపుడు ప్రగల్భాలుతప్పితే తగినచర్య తీసుకోవడం లేదు. ఒకరష్యా ఏదో చాటుమాటున ఇంత సహాయం చేస్తుంది.

బ్రిటన్‌ద్రోహం

బ్రిటిష్‌సామ్రాజ్యవైఖరి ఎప్పుడూ ఫేసిస్టులకు లొంగడమే. వాళ్ళుతాము రాజనీతిజ్ఞులమని ప్రగల్భాలు కొట్టుకోవచ్చు. కాని పిరికితనంవల్ల ఏదోకుట్రలు పన్ని ఫేసిస్టులకు సహాయం చేస్తుంది.


ఇటలీ అబిసీనియాను మ్రింగుతూ ఇండియన్ వ్యాపారస్థులకు కల్గచేసిన నష్టానికి నోరుమూసుకొని కూర్చుంది. నాన్ ఇంటర్‌వెన్షన్ నాటకం ఆడుతూ, ఆడుతూ స్పైన్ ప్రభుత్వంపైన ఒకతెరవాల్చింది. విద్రోహి ఫ్రాంకో ప్రభుత్వాన్ని రికగ్నైజ్ చేశింది. స్పైన్ యుద్ధం ఇంకా ముగియలేదు. బ్రిటిష్ లేబర్‌పార్టీసభ్యుడు "అట్లీ" స్పైయిన్‌ను వీక్షించినతర్వాత "స్పైయిన్ ప్రభుత్వం ఓడిపోయిందనుకోవడం శుద్ధపొరపాటు. మాడ్రిడ్‌ను జయించడం విద్రోహులతరం గాదు" అని అన్నాడు. కాని ఇంతకముందే ఎన్నడో కుట్ర—ద్రోహం చేసింది బ్రిటన్.

ఫేసిస్టుముఠా

బ్రిటన్ చేసిన ఈద్రోహంతో ఫేసిస్టులగ్రుంపు బలపడింది. అసలే జపాన్—జర్మనీ—ఇటలీలు చేతులు కలిపాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీకి విరుద్ధంగా ఒకసంధి చేసికొన్నాయి. ప్రపంచంలోని ప్రజాజాగృతి కార్మికకర్షకులలోని చైతన్యం పెంపొందుచున్న కమ్యూనిస్టుల పలుకుబడి వీరిని భయపెట్టినాయి. ఈసంధికి కారణం మరొకటి. కమ్యూనిజాన్ని నాశనం చేస్తామంటూ దేశాలని దోచుకోవచ్చు. ఫ్రాంకో స్పైయిన్‌కు ఎందుకువెళ్లాడంటే కమ్యునిజం అణచడానికి అన్నారు. ఈనాడు చైనాను జపాను ఆక్రమించటంకూడా కమ్యునిజాన్ని ఎదుర్కొనేందుకేనట. కాని ఇంతకంటే పచ్చి అబద్ధం లోకాన్ని మోసపుచ్చాలని యత్నించడం ఏదీ ఉండదు. జపానుకంటే జంగ్‌కేషెకే కమ్యునిస్టులని అణిచాడు.

ఇక ఈఫాసిస్టుల ముఠాకు కావలసింది వలసరాజ్యాలు. ఇటలీ, జర్మనీలు స్పైన్‌లో ప్రయత్నిస్తున్నారు. జపాన్ చైనాలో....

ఈదోపిడిగాండ్రను ఆపడానికి నానాజాతి సమితికి శక్తి లేకపోయింది. ఇటలీ ఈనాడు సమితినుండి తొలగిపోతున్నదంటే ఆశ్చర్యమెందుకు? సమితి ఆజ్ఞలను ఎన్నడో ఉల్లంఘించి అబిసీనియాను మ్రింగింది. ఉన్న నామమాత్రసంబంధం తెంచుకొని ఇవాళ ఇటలీ బజారునపడింది. దీనికి ఆశ్చర్యపడ్డవారెవరూ లేరు. రోజూ ఏడ్చేవాడికి జాలిపడేదెవరు?



నవశక్తి

15—12—37 బుధవారం

“నవశక్తి” పత్రికను స్థాపించాలని యిప్పటికి రెండేళ్ళనుండి ప్రయత్నిస్తున్నాము. కాని విపరీతమైన అడ్డంకులు వచ్చాయి. ఇప్పటికైనా ప్రారంభించ గల్గినందులకు సంతోషిస్తున్నాను.

ఈసందర్భములో కాల మెంతమారిపోయిందో స్వానుభవంవల్ల తెలుసుకొన్న కొన్ని సంగతులు ప్రకటించడం అప్రస్తుతం కాదనుకుంటాను. 1922 వ సం॥రం మార్చినెలలో నేను “కాంగ్రెస్” పత్రికను స్థాపించినసంగతి ఆంధ్రలోకానికి తెలియనిది కాదు. అనుకొన్నవారంలో పత్రిక వెలువడింది.

పదేళ్ళపాటు ప్రభుత్వానికి పక్కలో బల్లెమై వరుసగా అరడజనుమంది సంపాదకుల చెరశంపి ప్రఖ్యాతిగాంచింది. తుదకు 1932 వ సం॥ జనవరిలో ప్రభుత్వాగ్రహానికి గురియై ఆహుతియైపోయింది. ఒక్క శాసనోల్లంఘన కాలంలో తప్ప ఆరోజులలో పత్రికాశాసనంలేదు. అందుచే 124 ఎ శిక్షనుతప్ప యితర భయకారణమేమియు లేదు పత్రికాధిపతులకు. అప్పుడు వారంరోజులలో స్థాపింపగల పత్రిక ఇప్పుడు వెలుగుచూచుటకు రెండేళ్లుపట్టింది. డిక్లరేషనుకు దరఖాస్తుచేసిన కాంగ్రెసువాదులను పత్రికాచట్టంక్రింద ధరావతును కోరినారు అధికారులు. అంతతీవ్రవాదులు కానివారే ధరావతు కోరబడినప్పుడు మనకు లాభంలేదని ఊరుకొన్నాను. కాంగ్రెసు మంత్రివర్గం రాగానే కాలంమారిందని ఆశతో డిక్లరేషను కోరినాను. మధ్యకొన్ని సోషలిస్టుపత్రికలకు ధరావతుకోరబడినప్పుడు మాత్రం కొంత భయమేసింది. కాని తుదకు ముడుపులేకుండానే “నవశక్తి” వెలుగు చూడ గలుగుతోంది. ఎంతవరకు ‘నవశక్తి’ విజృంభింపగలదో అది కాంగ్రెసు ప్రభుత్వంలో పత్రికా స్వాతంత్ర్యానికి ఉండే విలువనుబట్టి ఉంటుంది.

‘నవశక్తి’ యొక్క ఉద్దేశం నవశక్తిని రేకెత్తించడమే. స్తబ్ధుల్లాగపడియున్న జనానికి చైతన్యం కల్పించడానికి నవశక్తి నడుముకడుతుంది. సోషలిస్టువిధానాన్ని ఆమోదిస్తుంది. కాంగ్రెసు యొక్క స్వాతంత్ర్యపోరాటాన్ని బలపరుస్తుంది. సామ్రాజ్యవాదాన్ని చీల్చి చెండాడయత్నించు సకల ప్రయత్నాలకు సాయపడుతుంది. కాంగ్రెసు మహాసంస్థను బలపరచడానికి కాంగ్రెసు కార్యక్రమాన్ని తీవ్రతరంచేయడానికి కంకణంకట్టుకుంది.

స్వాతంత్ర్యాన్ని సంపాదించాలంటే విప్లవశక్తులు విజృంభించాలి. అణగద్రొక్కబడిన వర్గాలే అసలైన విప్లవశక్తులు. కార్మికకర్షకస్త్రీ, విద్యా, యువజనంబులే విప్లవశక్తులకు మూర్తులు. ‘నవశక్తి’ వారిని నమ్ముకొనే నవశక్తిని రేకెత్తింప నడుముకట్టింది. సంపూర్ణ స్వాతంత్ర్య జయభేరీనిమ్రోగింప బద్ధకంకణులెల్లరు ‘నవశక్తి’ని ప్రోత్సహింపక తప్పదు.

“పిచ్చి కుదిరితేనేగాని పెళ్లి కాదు- పెళ్లి అయితేనేగాని పిచ్చికుదరదు” అన్నట్లు స్వాతంత్ర్యము వస్తేనేకాని సామ్యవాదము సిద్ధించదు. కాని సామ్యవాద దృష్టిలేనిదే నిజమైన స్వాతంత్ర్యపోరాట స్వరూపము గోచరింపదు. లోకవ్యవహారములను దేశపరిస్థితులను శాస్త్రీయ వివేచనా దృష్టితో వీక్షించినవారికే దీని ఆంతర్యం బోధపడగలదు.

ఒక్కమాటలో ముగిస్తాను. కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమానికి మేము విరోధులము కాము. మంత్రిపదవీస్వీకారాన్ని మేముప్రతిఘటించినా కాంగ్రెసు మహాసభయొక్క నిర్ణయానికి బద్ధులము. మంత్రివర్గముల కార్యకలాపాన్ని కాంగ్రెసు యెన్నికలప్రణాళికను బట్టియే మేము విమర్శిస్తాముగాని మంత్రిపదవిస్వీకారవ్యతిరేక దృష్టితో కాదని మనవిచేస్తున్నాను. కాంగ్రెసు మంత్రివర్గాలను బలపరచడమే మాయుద్దేశముకాని కాంగ్రెసు యెన్నికల కరపత్రమునకు విరుద్ధముగా వారువెళ్లి వక్రమార్గముల బట్టినపుడు స్నేహపూర్వక విమర్శచే వారిని దిద్దుటకు వెనుదీయము. అట్లువెనుదీయుట భావదాస్య మనిపించుకొనును. భావదాస్యముకంటె వేరుపురుగు లేదని మావిశ్వాసము.

సోషలిస్టులపై దుష్టచారము జోరుగా సాగింపబడుచున్న యీరోజులలో ‘నవశక్తి’ యొక్క వైఖరిని స్పష్టముగా దెల్పుట అవసరమని భావించి యింతదూరము వ్రాసియుంటిని. సోషలిస్టులు కాంగ్రెసుకు శత్రువులుకారు. వారలసలైన కాంగ్రెసువాదులు. పదహారణాల స్వాతంత్ర్యమునుకోరు పరిపూర్ణ కాంగ్రెసువాదులు.

‘నవశక్తి’కి సహాయంచేయడం నవశక్తికి ప్రోద్బలమివ్వడమే. “కాంగ్రెస్” పత్రిక నాటికాలానికి యిప్పటికి ఆంధ్రపత్రికా లోకంలో చాలామార్పులు కలిగేయి. పాఠకుల సంఖ్య పెరిగిపోయింది. కాని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనఆంధ్రదేశం చాలా వెనుకపడిపోయింది. ఇంకా చదివేవాళ్ళు తక్కువ. కొనేవాళ్ళు మరింత తక్కువ. ఎంతకాలం ఆంధ్రపత్రికలు ఆదరణలేకుండా అవస్థలుపడాలో ఆలోచించుకోవాలి ఆంధ్రమహాజనులు. ఏదియెట్లున్నా ఆసిస్తున్నాం వేలకొలది మా ‘నవశక్తి’ని ఆహ్వానిస్తారని.

మద్దూరి అన్నపూర్ణయ్య.

కాంగ్రెసులోనే యింత జబర్దస్తీ?

బీహారు రాష్ట్రమునుండి వచ్చేవార్తలు బేజారెత్తిస్తున్నాయి. రాజేంద్రబాబు రాష్ట్రమది. మహాత్మునిశిష్యులలో యింతసామ్యుడు లేడు. కాంగ్రెసునాయకులలో యింతబుజువర్తనుడు లేడు. ఇది దేశంలో వారికున్న పేరు. రాజేంద్రుడు అనుపమ రాజనీతిజ్ఞుడు. అందుచే బీహారులో కాంగ్రెసుకు రైతుసంఘాలకు యేవిధమైన సంఘర్షణలేకుండా చాకచక్యంగా నడుపుకొచ్చాడు. పైగా అన్నిరాష్ట్రాలలోకి బీహారులో రైతుఉద్యమం తీవ్రరూపం దాలుస్తోంది. సర్వసంగపరిత్యాగి యగు స్వామి సహజానందసరస్వతి బీహారు రైతుసంఘానికి అధ్యక్షుడు. సమరసభావంతో యీయిరువురు రాష్ట్రాన్ని నడుపుతూండడం చేత బీహారు రాష్ట్రం అన్నిరాష్ట్రాలలోకి మేల్బంతియని పేరుమోసింది.

అచ్చటనుండి యిప్పుడు అమంగళ వాక్యాలు వినవలసివచ్చింది. మహాత్ముని కొకప్పుడు సత్యాగ్రహరంగమైన చాంపరాన్ జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గం ఒకజబర్దస్తీ ఉత్తర్వును జారీచేసింది. స్వామి సహజానంద సరస్వతి ఆ జిల్లాలో ఉపన్యసింపకూడదని ఆంక్ష వేసింది. వారిపర్యటనం యేర్పాటుచేసిన, వారిసభలలోపాల్గొన్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ సభ్యులమీద చర్యతీసుకుంటామని బెదరించింది. గవర్నమెంటువారు అప్పుడప్పుడు అర్థంలేకుండా ప్రయోగించు 144 వ శెక్షను నిది మించిపోయింది. అధికారదుర్వినియోగానికిది ప్రబలనిదర్శనము. అయితే చాంపరాన్ జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము వారికున్న అధికారమెట్టిది? కాంగ్రెసు నియమావళిలో నిట్టిఆంక్షను విధించుటకేమైన నిబంధనకలదా? స్వామీజీ ఆలిండియా కాంగ్రెసుకమిటీలో మెంబరు. బీహారురాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గంలో మెంబరు. అఖిలభారత కిసాన్‌సభకు ప్రధాన కార్యదర్శి.

ఇట్టి స్వామీజీ చాంపరాన్‌జిల్లా రైతుల సభలలో నుపన్యసించిన వచ్చే కొంపమునుకయేమున్నదీ? ఎందులకీభయము? బీహారు కాంగ్రెసు మంత్రివర్గం రైతుసమస్యలపట్ల మొదటిలో తీవ్రమైన అభిమానాన్ని చూపించి కొన్నిశాసనాలు చేద్దామని సంకల్పించింది. కాని జమీందారులు గగ్గోలుపెట్టేరు. సత్యాగ్రహం చేస్తామని బెదిరించారు. కోటి రూపాయలు ఆదాయముగల గొప్పజమీందారు శ్రీదర్భాంగమహారాజాధిరాజు మొనగాడై పిల్లజమీందార్లను లేవతీశాడు. లక్షమంది బీదల మొర అరణ్యరోదనము కావచ్చునుగాని ఒక్క లక్ష్మీపుత్రుని కనుబొమచిట్లింపు ఉన్నతాధికారులనైనను వణకించునుగదా! జమీందారుల తాటాకుచప్పుళ్ళకు కాంగ్రెసు మంత్రివర్గకుందేళ్ళు బెదరినాయి.

మౌలానా అబుల్‌కలాంఅజద్ గారు వేంచేసినారు. తెరచాటునాటకమేమి జరిగిందో కాని జమీందార్లకు కాంగ్రెసునాయకులకు రాజీకుదిరింది. రాజీమాత్రం రైతులకు నష్టంగాపరిణమించింది. బీహారు కేవలం జమీందారీరాష్ట్రం. జమీందారీ నిరంకుశచక్రం క్రిందపడి నలిగిపోతున్నారు రైతులు నల్లులవలె. మక్తాలు తగ్గించాలని జమీదారీపద్ధతి పోవాలని ఆందోళన చేస్తున్నారు రైతులు. అయితే అచ్చట కాంగ్రెసు ప్రధానమంత్రి యెట్లు పలుకుతున్నాడో చూడండి.

“జమీందార్లను ఇబ్బందిపెట్టడం గవర్నమెంటుమతంకాదు. శిస్తు తగ్గించినంత మాత్రాన రైతుకు సౌకర్యముకలుగదు సరియైన నీటివసరులేనిచో.” జమీందార్లతో రాజీపడిన పిమ్మట కాంగ్రెస్ ప్రధానమంత్రిలో జరిగిన రంగుమార్పు యిది. అంతవరకు రైతుయొక్క ఋణబాధ శిస్తుభారమువలెనే ఆయనను వేధించుచున్న సమస్యలు. ఇప్పుడవి అప్రధానములైనవి. స్వామీజీ రైతుబాంధవుడు. దరిద్రదేవతా పీడితులగు కర్షకావళి నాతడు దర్శింపించి... [illegible] యని కాబోలు చాంపరాన్ కాంగ్రెసు కార్యసంఘము వారి భయము. పోనీ! రైతురక్షణకు తామేపూనుకొని తమజిల్లాకు స్వామీజీ యొక్క రాకఅనవసరమగునట్లు చేయకూడదు? ఆమాత్రపుచాకచక్యము ఎక్కడనుండి వస్తుంది? “అమ్మపెట్టదు, అడుక్కొని తిననివ్వదు” అన్నట్లుంది చాంపరాన్ గారి చర్య.

ఏదియెట్లున్నా కాంగ్రెసులోనేనా యింత జబర్దస్తీ!

కంచెయే చేనుమేస్తే ఏలాగు? రాజేంద్రబాబుకీవార్త చేరింది. రాష్ట్రపతి జవహరిలాలుకీ రట్టు తెలిసింది. చాంపరాన్ కార్యసంఘం వారిచర్యను ప్రాజ్ఞుడైన ప్రతివాదుగర్హిస్తాడు.

—○—

ఋణ పరిష్కార చట్టము.

అయిదుమాసాలకైనా మదరాసు కాంగ్రెసు మంత్రివర్గమువారు రైతులపై కొంత అభిమానము చూపించి ఋణపరిష్కారబిల్లును ప్రకటించినందులకు సంతసించుచున్నాము. సంతసించి బిల్లుకుస్వాగతముకూడ నొసంగుచున్నాము. అంటే అర్థము దానియందులోపాలు లేవనికాదు. కావలసినన్ని లోపాలున్నాయి. కొన్నిప్రధానవిషయాలలో కూడ లోపాలున్నాయి. వాటిని సవరించుకొన్నప్పుడే నిజమైన సమగ్రమైన సదుపాయము రైతులకు కల్గుతుంది. ఈనెల 20 వ తేదీని మదరాసుశాసన సభలో యీ బిల్లు ప్రవేశపెట్టబడును. బహుశః సెలెక్టుకమిటీకి పంపబడును. వారు బిల్లును బాగుగా పరిశీలించి సవరణతో తిరిగి శాసన సభామోదానికి పంపుతారు. అప్పుడే అది చట్టమగును. కాని చట్టము యీ అక్టోబరు 1— వ తేదీనుండియే అమలులోనికి వచ్చునని ప్రకటింపబడుటచే చట్టమగుటలో కొంత ఆలస్యము జరిగినను బాధలేదు.

రైతును బాధించునది గవర్నమెంటు, జమీందారు, సాహుకారు అని యెల్లరెరింగినదే. కాని కాంగ్రెసు అధికారానికి వచ్చిన రాష్ట్రాలలో గవర్నమెంటును కాంగ్రెసుమంత్రులేనపుడు ముందుటవలన రైతులు తమకు కొంత రక్షణకల్గునని ఆశపడుట సహజము. రైతు క్రుంగిపోవుటకు కారణ మున్నవన్ను భారము, ఋణభారము, ధరలపతనము... అనివేరుగా చెప్పనక్కరలేదు. ఈభారములను చాలవరకు తగ్గించుటకు ప్రయత్నిస్తానని కాంగ్రెసు మహాసభ యెన్నికలలో వాగ్దానము చేసి యుండుటచే మదరాసు మంత్రివర్గము... వారి బిల్లును ప్రకటించడములో ఆశ్చర్యమేమియు లేదు.

ఈఋణసమస్య సవ్యంగా పరిష్కారంకావలెనంటే రెండుపనులు జరగాలి. (1) అధికంగా పెరిగిపోయిన ఋణ మొత్తాలను తగ్గించివేయాలి. (2) అట్లుతగ్గింపబడిన మొత్తాలు వెంటనే రైతు ఋణదాతకు చెల్లించివేసి విముక్తి నొందుటకు సౌకర్యముండాలి. ఈబిల్లులో మంత్రివర్గమువారు మొదటి కార్యమునకే పూనుకొన్నారు. వేరొకచో ప్రకటింపబడిన బిల్లు వివరాలుచూస్తే ఋణాల నేవిధంగా తగ్గించేశారో బోధపడుతుంది. వాటినిగూర్చి చర్చించడానికి ముందు ఈబిల్లులోని “వ్యవసాయదారుని” నిర్వచనము చాలసంకుచితమని గమనించవలసి ఉంటుంది. “వ్యవసాయదారుడు” అంటే అమ్ముకొనే హక్కుగల భూమికలవాడని వ్యాఖ్యానము చేశారు. కౌలుదారునిగ వ్యవసాయదారునిగా అంగీకరించుట సమంజసమే. కాని వ్యవసాయకూలీ యీనిర్వచనంలో చేర్చబడకపోవుట శోచనీయము. వ్యవసాయవృత్తిచే జీవించువారివాలో నూటికి 42 మంది కూలీలని డబ్లియు, సత్యనాథంగారి రిపోర్టువల్ల తెలుస్తోంది. కాని అదిసమగ్రమైన లెఖ్ఖకాదు. నూటికిసగంపైగా కూలీలేయని యిటీవల స్పష్టమైనది. కాని ఆకూలీలకు యీబిల్లు వర్తింపకపోవుట అన్యాయము.

కాని కౌలుకిచ్చి హాయిగా కాల్మీద కాలు వేసుకొనే భూకామందుకు మాత్రం కొన్నిసందర్భాలలోతప్ప, యిదివర్తిస్తోంది. వ్యవసాయము చేయని భూస్వామికూడ బిల్లులో వ్యవసాయదారుడుగా అంగీకరింపబడ్డాడు. కానియెండను మెండి వానకుతడిసి రేయింబవళ్ళు చేలలో గట్టుపుట్టలమధ్య చెమటూడ్చి పనిచేసి సమస్తమైనపంటలు పండించు కూలీనిత్రోసి రాజన్నది. “దరిద్ర నారాయణ” మంత్రోపాసకులచే ప్రవేశపెట్టబడినబిల్లు. కాన వెంటనే వ్యవసాయ కూలీకి యీబిల్లును వర్తింపజేసినగాని ప్రయోజనము లేదని హెచ్చరించుచున్నాము.

అంతటినుండి నూటికినెలకు అర్థరూపాయ వడ్డీయే ఋణములపై కట్టవలెనన్నారు. కాని యిదివరలో 12 అణాలు వడ్డీ చెల్లించిన మొత్తములను అసలులో జమకట్టవలెనను సూచిన సవరణకూడ చాలఅవసరమని మనవిచేయుచున్నాము.

వడ్డీలు రద్దన్నను, అసలుకాని అసలులో మిగిలిపోయినభాగమునుకాని చెల్లించుటకుదే... 1929 ... [illegible]

1929 ... [illegible]

ముగా పడిపోయినవి. అప్పుడు ధాన్యము బస్తా రు 8 లు అమ్మితే యిప్పుడు నాల్గురూపాయలకే అమ్ముతోంది. భూముల ధరలుకూడసగానికి సగం తగ్గిపోయాయి. అందుచే అసలులో కూడ కొంతభాగాన్ని కొట్టివేయుట చాలఅవసరమని సూచిస్తున్నాము.

కొన్ని అప్పులను మినహాయించినారు. గవర్నమెంటుకు యివ్వవలసినబాకీలు రద్దుకావట. ఋణదాతలకు మార్గదర్శనము కావలసిన గవర్నమెంటు యీవిధముగా స్వార్థపరత్వమును జూపుట పాటిగాదని చెప్పసాహసిస్తున్నాము.

కోఆపరేటివు సొసైటీలకు బాకీఉన్న అప్పులకిబిల్లు వర్తింపదట. ఇప్పుడుకూడ కొన్ని జిల్లాలలో కోఆపరేటివ్ సొసైటీలలో వడ్డీలు నూటికి సాలుకు 7 1/2 రు॥ ల వరకు ఉన్నది. కొద్దికాలం వెనుక నూటికి 9 రు॥ లు పుచ్చుకొన్నసంగతికూడ మరువకూడదు. అప్పటి బాకీలుకూడ యింకా రైతులనెత్తిపై రుద్దబడియేయున్నవి. కోఆపరేటివు సొసైటీల అప్పులకుకూడ యీబిల్లును వర్తింపజేసినచో కోఆపరేటివ్ బ్యాంకులలోనికి డిపోజిట్లు రావనియు దానివల్ల సహకారోద్యమము దెబ్బతినుననియు చెప్పుచున్నారు. కాని గవర్నమెంటువారే ఆ నష్టమును భరింపవలసియుండును. రైతుకు ఋణదాతనుండి రక్షణ అవసరమని ఒక్కమారు నిరూపింపబడినప్పుడు, వాడు అప్పును తీర్చుకోలేని దుస్థితిలో నున్నాడని రుజువైనప్పుడు కోఆపరేటివ్ సొసైటీలకుమాత్ర మెట్లిచ్చుకోగలడు?

ఇక శిస్తుబకాయిలకు వద్దాము. బకాయీ ఎందుకుపడ్డారు రైతులు? ఇచ్చుకోలేక నేకదా! అందుచే నిల్చియున్న బకాయీలన్నీ రద్దు నేటివరకు చేయవలెనని మావాదము. కాని 1345 ఫసలీకి పూర్వమున్న బకాయీను మాత్రమే కొట్టివేస్తోంది బిల్లు. దానికైనా కొన్ని షరతులున్నాయి. 1346, 1347 ఫసలీల సిస్తులో యెంతభాగం రైతుచెల్లిస్తాడో అంతభాగమే 1345 ఫసలీకి పూర్వమున్న బకాయిలు పోతాయన్నారు. అంటే బకాయిలనుండి ముక్తిపొందాలని కోరు రైతు అప్పో సప్పోచేసి 15 మాసాలలోగా రెండు ఫసలీల శిస్తుకట్టివేయాలి. అంటే యీరెండేళ్ళ శిస్తు త్వరలో జమీందారులకు సులువుగా వసూలయే మార్గాన్ని మంత్రి వర్గంవారు చూపించి వారి కృతజ్ఞతకు పాత్రులయినారు. అయితే యీరెండేళ్ళశిస్తును చెల్లించలేనిరైతుపై బకాయిలన్నీ అల్లే నిల్చి తడిసి మోపు దవుతాయి. అంటే అసలేబరువుమోయలేనివాడి నెత్తిపై హిమవత్పర్వతాన్ని నిలబెట్టారన్నమాట. అప్పుల సందర్భంలో అవలంబించిన సూత్రానికిది కేవలం విరుద్ధంగాఉంది. వడ్డీగా ఒకదమ్మిడీయైనా యీ అక్టోబరు 1వ తేదీకి చెల్లింపలేనివానికి వడ్డీపూర్తిగా రద్దుచేసి కొంతచెల్లించిన వానికి అసలుపై రెట్టింపుకెంత లోపించిందో అంత చెల్లించుకో మన్నారు. దమ్మిడీయైనా చెల్లించని వాడికి వడ్డీని పూర్తిగా రద్దుచేయటమేమిటి? కొంత చెల్లించినవాణ్ణి యింకా చెల్లించుకో మనడమేమిటి అని ఆక్షేపిస్తే దరిద్రుడికే సహాయంకావాలి. దమ్మిడీయైనా చెల్లించలేకపోవడానికి దరిద్రమేకారణమని "రోగికి పట్టి మంచం బూరుగదూది పరుపుకావాలి, మంచి ఆరోగ్యంతో వస్తాదులాఉన్నవాడికె దుకూ?" అని రాజాజీగారు యుక్తియుక్తంగా సమాధానమిచ్చారు. అయితే ఆయుక్తి యిక్కడేమైనది? యీరెండేళ్ళశిస్తు చెల్లించవాలని కటిక దరిద్రరైతుకు వెనుకటి బకాయిలన్ని తగులొంటాయి. చెల్లించగల్గినవాడికి పోతాయి-యిది బకాయిలగూర్చి బిల్లులోని యేర్పాటు. ఇది పరస్పరవిరుద్ధమని మనవి చేస్తున్నాము. దీనికి ఉపాయమేమిటంటే నేటివరకు నిల్చియున్న బకాయిలన్ని రద్దుచేయుటయేయని సలహానిచ్చుచున్నాము.

ఇంకొక్క విషయము. కౌలుదారుడు మాత్రం తనభూస్వామికిబకాయిలన్ని చెల్లించుకోవలసిందే. అంటే పాలమంటేయేమిటో తెలియకుండా హాయిగా కౌలకిచ్చేసి కూర్చున్న భూస్వామికి చీమ చిటుక్కు మనదు. వానికున్న అప్పులు మాత్రం బిల్లులోనికి వస్తాయి.

మదరాసు రాజధానిలో రైతులకు గవర్నమెంటు లెక్కలప్రకారము ఋణము 206 కోట్లరూపాయలు. ఇందు యీబిల్లువల్లపోయే ఋణము 80 కోట్లని అంచనా వేయబడింది. అంటే నూటికి 39 రు॥ లన్నమాట. ఋణభారంలో చాలాభాగం తగ్గిస్తామన్నారు. కాంగ్రెసువారు యెన్నికల సమయంలో. కాని యీబిల్లు వగానికి సగానైనా తుడిచిపెట్టడం లేదంటే మేము సూచించిన సవరణలు యెంత ఆవశ్యకములో తేటపడుతోంది

అయితే యీమాత్రమైనా ఋణాలు తగ్గినందుకు సంతోషించవలసిందే, కాని యీతగ్గిన మొత్తాలుమాత్రం యెట్లు తీర్చగలరు? తిరిగి వ్యవసాయంకోసం రైతుకు ఋణంయెట్లుదొరుకుతుంది? "నావడ్డీలన్నిపోయాయి అసలైనా వెంటనే రొఖ్ఖరూపంగానా కెట్లులభిస్తుంది?" అని గోలచేసే ఋణదాతకేమి జవాబు? భావనగిరు సంస్థానం చేసినట్లు గవర్నమెంటు యీ తగ్గించిన మొత్తాలను దీర్ఘవాయిదాలమీద తీర్చుకొనే షరతుపై అప్పులిచ్చి రైతులను ఋణవిముక్తులుగా చేయాలి. వ్యక్తుల వడ్డీవ్యాపారమునే రద్దు చేయాలి. నూటికి సాలుకు రు 6 లు వడ్డీ కూడా అధికమేయని మాయభిప్రాయము. నాల్గు రూపాయలకు దానిని తగ్గించాలి.

మొత్తము మీద రైతులకేదో పెద్దరైతులకు కొంత సదుపాయంజరిగింది. జమీందారులకు కొంతనష్టంకల్గినా రెండేళ్ళ శిస్తు వసూలు గ్యారంటీ చేయబడినది. మ్యునిసిపాలిటీలలో నాలుగు రూపాయి వృత్తిపన్ను, కాని ఆదాయపన్నుకాని వేసి వారికి యినాందారులకు, పెద్దభూస్వాములకు అప్పుబాధతగ్గడము, తమకు రైతులవల్ల రావలసిన బకాయలకు భంగము లేకపోవడము జరిగింది. వ్యవసాయ కూలీల పనిమాత్రం హుళక్కి..

ఈమాత్రపు స్వల్ప సదుపాయమైనను రైతులకు మంత్రివర్గమువారు గావింప తలపెట్టినందులకు వారి నభినందించుచున్నాము. కాని జమీందారులు, శ్రీమంతులు, న్యాయవాదులు దానిని ప్రతిఘటించుచున్నారు. ఎట్లైనా దీనిని త్రోసి రాజనిపించుటకు గవర్నరుపై కూడ ఒత్తిడి చేయుచున్నట్లు వినికిడి. వారికి అర్థబలము, అంగబలము కావలసినంత ఉన్నది. బీహారు రాష్ట్రంలో జమీందారులు కాంగ్రెసు మంత్రివర్గముపై సత్యాగ్రహాస్త్రమును సైతము ప్రయోగిస్తామని బెదరించినప్పుడు మదరాసులో మాత్రము జమీందారులూరకొందురా? కాన రైతులుఏమరిపాటుగా నుండరాదు. ధనికవర్గాల ఆర్భాటాలకు జంకి కాంగ్రెసు మంత్రివర్గమువారు వెనుకంజ వేయకుండ వారికండయైనిచ్చి బిల్లును బలపరచుచు యింకను పిశాలవంత మొనర్చుటకు బ్రహ్మాండమైన ఆందోళనను సాగింపవలెనని రైతులకు హెచ్చరిస్తున్నాము. ప్రతిగ్రామంలోనూ సభలుచేసి తీర్మానములు గావించి ప్రతికలకు ప్రభుత్వానికివెంటనే పంపవలెను. వేరొకచో ప్రకటింపబడిన ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి యొక్క ప్రశ్నావళిలో కోరబడిన సంజాయిషీనికూడ వెంటనే పంపవలెను. కాంగ్రెసువాదులు, సోషలిస్టులు, రైతుసేవకులు, యువజనులు యీవిషయమై అప్రమత్తులై యుండవలెనని కోరుచున్నాము.



సుబాస్ బోస్

సుబాసుబాబుపై నిషేధం తొలిగింది

సుభాసుచంద్రబోసుగారు ఇంగ్లండు ప్రవేశించరాదను నిషేధమును బ్రిటీషుప్రభుత్వము తొలగించింది. వారు పార్లమెంటు వివిధపార్టీలసభ్యుల యెదుట ఉపన్యసించుటకు మిత్రులచే ఏర్పాటులు గావించబడుతున్నాయి.

—•—

"కార్మికుల్ కర్షకుల్ కరము కరమూ కలపి" సమ్మె చేస్తున్నారు.

తూర్పుగోదావరిజిల్లా కేసనకుర్రు గ్రామంలో శిస్తులు బకాయిపడి రైతులనుండి షుమారు 900 యకరాలభూమి జమీందారీ చేరీలో కలసిపోయింది. ఆగ్రామం కపిలేశ్వరపురం జమీందారుగారిది. రైతులు కూలీలుకలసి నవంబరునెలలో జమీందారు భూములలో పనికి హెచ్చుకూలినిచ్చినగాని పోమని సమ్మె కట్టిరి. అపుడు కోతలకాలమగుటచే వరిపంట చేలో పంట చేలోనే ఉండిపోతుంది, అందుచే జమీందారుగారు కళావెంకట్రావుగారి మధ్యవర్తిత్వంతో రోజు 1 కి 5 మానికలు కూలియిచ్చునటుల రాజీచేసుకొన్నారు. కాని ఆషరతులను అమలుపరచక యితరగ్రామాలనుండి కూలీలను తెప్పించుకొని పనిచేయించుకొంటున్నారు. కేసనకుర్రు గ్రామప్రజలంతా మరల సమ్మెచేసే ప్రయత్నాల్లో వున్నారని ఒక విలేఖరి వ్రాయుచున్నాడు.

—•—

డెటెన్యూల విడుదల

బెంగాలులో ప్రభుత్వమువారిచే యింతవరకు 1106గురు డిటెన్యూలు విడుదల చేయబడ్డారు. ఇంకా షుమారు 500 డిటెన్యూలు బెంగాలు కారాగారాల్లోవున్నారు. పరిస్థితులను పరిశీలించిన తరువాత తక్కినవారి విడుదలవిషయమై ఆలోచించెదమని ప్రభుత్వము ప్రకటించింది.

సామాన్యఖైదీలను కొన్నివందలమందిని క్రమంగా విడుదల చేయుచున్నారు.

స్వాతంత్ర్య దిన ప్రమాణం

పంజాబు ప్రభుత్వం, ఇండియా ఎమర్జెన్సీ అధికారాల చట్టముక్రింద నిషేధింపబడిన జనవరి 26 వ తేదీ స్వాతంత్ర్య దినప్రమాణంపై నిషేధం తొలగించింది.

—•—

కిసానాయకునిపై 144

ప్రభుత్వంగాదు—జిల్లాకాంగ్రెస్.

అఖిలభారత కిసాన్‌సంఘకార్యదర్శి, బీహార్ కిసాన్ సంఘాధ్యక్షుడు స్వామిసహజానంద్‌గారు రాష్ట్రమంతా పర్యటనం సల్పుతున్నారు. ఆసందర్భంలో చాంపరాన్‌జిల్లాకాంగ్రెస్ కార్యసంఘంవారు, స్వామీజీ ఆజిల్లాప్రవేశించరాదని తాఖీదునిచ్చారు. జిల్లాలోని కాంగ్రెసుసోషలిష్టులెవ్వరుస్వామిజీపర్యటనానికి ఏర్పాటులు చేయరాదని వారిసభలకు వెళ్ళరాదని ఉత్తరవు చేసారు. ఉల్లంఘించినవారిపై చర్యతీసికొంటారట. ఈఉత్తరువులు అక్రమమనీ, ఉద్యమశ్రేయస్సుకే భంగకరమని స్వామిజీ, రాజేంద్రబాబు నెహ్రూగార్లకు వంతి నిచ్చారు.

—•—

మళ్లీ నిరశనవ్రతమా?

డిసెంబరు 15 వ తేదీ తలచుకొంటే వెనుకటి నిరశన వ్రతాలు, కోల్పోయిన దివ్యజీవాలు, జతీంద్రనాధుడు మహబీర్ వగైరాల చరిత్ర మనస్సును కలచివేస్తుంది. క్రిందటి అండమాను బందీల ఉపవాసదీక్ష కాంగ్రెసు నాయకుల ప్రయత్నం హామీలతో ఆపివేయబడింది. డిశెంబరు 10 తేదీలో అండమాను దీవులందు కృశించుచున్నయోధుల కోర్కెలు తీరుస్తానికి ప్రయత్నాలు విఫలమయితే మరల నిరశన వ్రతం సాగించుదుమని ప్రతినపట్టారు.

ఈమధ్య వారు గాంధిమహాత్మునికి జాబువ్రాసారు. ప్రభుత్వం వారికోర్కెలింతవరకు దీర్చలేదనీ, సమాధానం కొరకు వారు 15 వరకు వేచియుండి, తృప్తికరంగా వ్యవహారం పరిష్కరింపబడనిచో మరల నిరశనవ్రతం ప్రారంభించుతారని హిందూస్థాన్ స్టాండర్డు పత్రిక ప్రకటించుతూంది.

—o—

కలకత్తా జూటు మిల్లులో సమ్మె.

హూగ్లీనార్త్ బ్రూక్ జూట్ మిల్లులు 400 మంది వడకు పనివారు సమ్మెచేయుటచే మూసివేయబడినవి. 3000 మందికి పనిలేకుండపోయినది. ఈసమ్మెకు కారణము 21 మంది పనివారలను యజమానులు పనినుండి తొలగించుటయే.

—•—

మిల్లు కూలీల నిరశనవ్రతం.

డిశెంబరు 6 వ తేదీనుండి పూర్వపుమిల్లుకూలీలు 84 మంది పాపనాయకన్ పాలెయం దేవాలయంవద్ద ఉపవాసం సాగించుచున్నారు. ప్రజలు, కార్మిక నాయికులు కొందరు మేనేజింగు ఏజెంటువద్దకు రాయబారంవెళ్ళిరి. ఏజెంటు 15 దినాల్లో కార్మికుల నందరిని పనిలోకి తీసికొంటానని వాగ్దానం చేసినమీద నిరశనవ్రతం ఆపివేయబడినది.

(6 వ పేజీ తరువాయి)

రాముడు మరింత ఆశ్చర్యపడ్డాడు, కంగారుపడుచూ "నాప్రియురాలి ...." అని అంటూంటే అంజయ్య వచ్చి "అవును నీ ప్రియురాలు సీత సోదరుడు యితనుసారధి" అన్నాడు అంజయ్య.

"సారధి సీతకు భర్త, సోదరుడు కాదే యన్నాడు రాముడు. అప్రయత్నంగా కళ్ళనుండి నీళ్లుకారేయి రాముడికి. మాట పూడబడింది. గుట్టంతా బయట పడిపోయింది. రాముణ్ణి బిగికౌగిట బంధించి అంజయ్య అంతా పూసగ్రుచ్చినట్లు చెప్పేశాడు సారధియొక్క శపథ మంతా.

"నేను జైలులో నుండగా భారతదేశంలో యింత విప్లవం కల్గింది" అన్నాడు రాముడు.

'ఏదీ రోగియేది'? అంటూ వచ్చింది సీత.

'రోగికాడు ప్రియుడు' అన్నాడు అంజయ్య చిరునవ్వుతో.

ఏమిటదీ! అర్థంలేని మాటలు. శ్రాద్ధ యోగ్యంగానే ఉంది నీసంగతి అంది కోపంతో సీత. "శ్రాద్ధంకాదు పెళ్లి" అన్నాడు అంజయ్య.

నీమొహం? ఏదోకపట నాటక మాడుతున్నావు—ఒక్కక్షణ ముండ నిక్కడ నేను అని లేచింది సీత! ఇడుగో నీప్రియుడు రాముడు అని సారధి కేక వేయుచు రామునితో ముందుకు వచ్చెను. సీత నిర్ఘాంత పోయింది.

అంతా నిశ్శబ్దం. సీతారాములు మైమరచి నిలబడి పోయారు. వారికళ్ళు కలిసికొన్నాయి— హృదయాలు మాట్లాడుకొన్నాయి.

"ఇదుగో అంజీ! సీతారామ పాణిగ్రహణ మహోత్సవం! చూడు" అని హృదయాలిదివరకే కలసికొన్న సీతారాముల చేతులు కలిపేశాడు.

"సంఘంపై కసితీర్చుకున్నాను. శపథం పూర్తిచేశా. వాడు చేసిన పెళ్లి చూడు నేను చేసిన పెళ్లి చూడు—శలవు" అని ఆనందంతో పరవళ్లుత్రొక్కుతూ పడిపోయాడు భూదేవియొడిలో. అంజి లేవదీశాడు. చేతులు కాళ్లు చల్లన. అంజి యెలుగెత్తి యేడ్చాడు ప్రాణసఖుని పరలోకప్రాప్తికి. సీతారాములు సారధి శవాన్ని కన్నీటికాల్వలతో ముంచేశారు. జేబులో కాగితం దొరకింది తన యావదాస్తిని సీతకు వ్రాసియిచ్చిన విల్లు అది. హిందువులలో విడాకులకు తావులేదు. కాని సారధిఅనంతరం సీతారాముల కల్యాణం శాస్త్రీయమేగా— హిందూలా ఒప్పుకుంటుంది యిప్పుడీ పెళ్లిని.

—o—

ఆంధ్ర గ్రంధాలయ ప్రెస్ కార్మికుల్ల అవస్థలు

నవంబరు మొదటివారంలో యజమానులు ప్రెస్ను మూసివేసారు. పనివారిని కొంతమందిని తొలగించడానికి ప్రయత్నించారు. అందుచే కార్మికులు సమ్మెసాగించారు. సమ్మె 14 వ తేదీవరకు జయప్రదంగా జరిగి, కార్మికమంత్రి గిరిగారి మధ్యవర్తిత్వం సలహాపై, వెనుకటి పనివారి నందరిని పనిలోకి తీసికొను షరతుపై రాజీ జరిగింది. తరువాత యజమానులు రాజీ షరతులు అమలుజరపక ఎక్కువ గంటలు పనిచేయించుతున్నారు. నెలజీతాలుమాని రోజుకూలి యిచ్చుచున్నారు. ఇందువలన కార్మికులకు నెలకు 4 రోజుల (ఆదివారాల) జీతం నష్టమవుతూంది.

ప్రెస్‌పనివారల సంఘమువారు రాజీకుదిర్చిన కార్మికమంత్రి గిరిగారికిని, జిల్లాకలెక్టరు గార్లకు పిటీషన్లు పంపుకున్నారు అని పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు వ్రాస్తున్నారు.

మహిళా ఉద్యమ నాయకత్వంలోనూ బూర్జువాలే!

సోదరి, పి. మీరాబాయి

దేశంలో స్వాతంత్ర్యోద్యమం ప్రబలిన నాటినుండీ సంఘంలోనూ, రాజకీయ రంగంలోనూ నూతనోత్సాహం వెల్లివిరిసింది. దానితోపాటు స్త్రీలోకంలో కూడా చాలవరకు జాగరణం కలిగింది. నాటినుండీ స్త్రీలు సాంఘిక, రాజకీయ, ఆర్థిక సమస్యలలో పాల్గొను చుండిరి.

కాంగ్రెస్ యాజమాన్యమున జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీ కొంతమాత్రం వెనుదీయక పోరాటానికి తగినంత బలాన్ని చేకూర్చి, ఉద్యమాన్ని ముందుకి తీసుకొని పోయారు. కాంగ్రెస్ కార్యక్రమానికి స్త్రీలు బ్రహ్మాండమైన చేయూత నిచ్చారు.

స్త్రీలలో కలిగిన ఈ నూతనోత్సాహం అంతటితో నాగక తమసంకెళ్లను త్రెంచుకొని, సంఘంలో సరియైన స్థానాన్ని పొందే ప్రయత్నాలకు దోహదం కలుగజేసింది. స్త్రీలలో కలిగిన ఈస్వాతంత్రేచ్ఛ దేశంలోని మహిళాసంఘాల చరిత్రను పరికిస్తే చక్కగా తెలుస్తుంది.

స్త్రీలకుండే ఇబ్బందులకు చక్కని రూపమిచ్చి సరియైనమార్గాన ఉద్యమాన్ని నడిపించుటకు ఇంతవరకూ ఏసంస్థ పూనుకోలేదు. హిందూదేశంలోని స్త్రీలనందరిని ఒక వేదికపైకి తీసికొనివచ్చి వారిహక్కులకోసం పోరాటం సల్పగల సంస్థ నేడు చాల అవసరం. అఖిలభారత మహిళాసభ కొంతవరకు ఆందోళన సలుపుతూంది. అయితే— అఖిలభారతమహిళాసభయొక్క ఆదర్శం, విద్యా, సాంఘిక విషయాలలో మాత్రమే స్త్రీలకువలయు సౌకర్యాలను పొందడానికి ప్రయత్నం చేయడం.

తొలుదొల్త 1927 వ సంవత్సరం జనవరినెలలో పూనానగరమున ప్రథమ అఖిలభారతమహిళాసభ మహారాణీ చిమ్నాబాయి సాహెబా గైక్వార్ యొక్క అధ్యక్షతక్రింద జరిగింది. ఆసభలో చాలవరకు ప్రాథమిక, వయోజన, కాలేజీవిద్యలనుగూర్చి కొన్ని తీర్మానాలు కావించారు. సాంఘిక సమస్యలపైగాని, ఆర్థిక, రాజకీయ విషయాలనుగూర్చి గాని తమ దృష్టినెంతమాత్రం ప్రసరింపజేయలేదు. ఆనాటి మహిళాసంఘ శ్రేయోభిలాషిణులు బాల్యవివాహాలవల్ల విద్యకు ఆటంకము కలుగుతున్నది గాన వానిని ఖండిస్తూ ఒకతీర్మానం చేశారు. దేశాన్ని నాడు కలవరపెడుతూ కేంద్రశాసనసభలో ప్రతిపాదింపబడబోయే హరిబిలాస్ శారదా గారి వయోనిర్ణయచట్టాన్ని బలపరుస్తూ మరియొక తీర్మానం చేశారు. ఈ రెండుతప్ప మిగతవన్నియు కేవలం విద్యావిషయిక తీర్మానాలే.

> జాతిలో సగభాగం అణచివేయబడి నికృష్టస్థితిలో వుంటే ఆజాతి దౌర్భాగ్యస్థితిలోవుండుటలో ఆశ్చర్యం లేదు. భారతస్త్రీలు అమాయకత్వం మూఢవిశ్వాసాల్తో వుంటే, భారతస్వాతంత్ర్యోద్యమం తీవ్రరూపము దాల్చటం అసంభవం.
>
> సోదరీమణులు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. జైళ్ళకు వెళ్లారు. కాని మహిళాఉద్యమం నిర్మాణరూపం దాల్చలేదింతవరకు. ఇపుడిపుడే స్త్రీలలో సంచలనం బయలుదేరింది. ఆర్థికరాజకీయ హక్కులకొరకు పోరాడుటకుంగల మహిళాసంఘాలేర్పరుచబడుచున్నాయి. వానికి దోహదమిచ్చే వార్తలు ప్రకటించడానికి, మహిళాసంఘాల నిర్మాణానికి సూచన లివ్వడానికి మా నవశక్తి ఎపుడూసిద్ధము. మహిళాఉద్యమానికి 'నవశక్తి' ప్రత్యేకఅభిమానం సహాయం చూపుతుంది.
>
> సోదరి పి. మీరాబాయి తూర్పుగోదావరిజిల్లా మహిళా సంఘకార్యదర్శిని ఇదివరకు కబుర్లతో కాలం బుచ్చుచున్న నామకఃవున్న మహిళాసంఘాలలో పైతరగతులవారు కొలదిమందిమాత్రం పాల్గొంటూ సామాన్యుల దినదినహక్కులతో నెట్టిసంబంధములేక వుంటున్నారని ఈవ్యాసంలో నిరూపించారు.
>
> —సంపాదకుడు.

1929లో పాట్నాలో జరిగిన మూడవ అఖిలభారత మహిళాసభలో సంఘసంస్కరణాన్ని గురించి పనిచేయడానికి తీర్మానం చేశారు. నేటివరకూ పది సభలు జరిగినా ఆర్థిక, రాజకీయ సమస్యలలో పాల్గొనుటకు ఎంతమాత్రం ప్రయత్నించేయకపోవడమేకాక, మహిళాసభవారు రాజకీయంలో జోక్యం కలుగజేసికోరాదని హుకుంకూడా ఇచ్చారు. నేటివరకు జరిగిన అఖిలభారత మహిళాసభ చరిత్రను పరిశీలనజేస్తే ఇది ధనిక వర్గాల సంస్థఅని తేటతెల్లమవుతుంది. బూర్జువా (బూర్జువాలంటే ధనికులు, పెట్టుబడిదారులు, ఇతరులశ్రమ ఫలితాన్ని ఊరికే అనుభవించేవారు.) స్త్రీలే ఈసభలలో నాయకత్వం వహించి తాము సంచరించే సంకుచితకార్యక్షేత్రాన్ని దాటి బయటకు తీసికొనిపోజాలక పోయిరి. కాని, దేశంలో విశేషజనం పల్లెగ్రామాలకు చెందిన కార్మిక, కర్షకులస్త్రీలతో నిండి ఉందనే విషయాన్ని ఈ మహిళాసభవారు ఎంతమాత్రం గుర్తించలేదు. ఈ మహిళాసభలో నాయకత్వం వహించే ఉద్యోగస్థులస్త్రీలు, జమీందారిణులు, మహారాణులు తమయొక్క దృక్పథంతోమాత్రం సమస్యా పరిష్కరణంచేయడానికి పూనుకొన్నారు. అట్లాంటి మహిళాసభ ఆర్థిక, రాజకీయ సమస్యలలో పాల్గొని పోరాటం సాగించగలదని ఎట్లా అనుకోగలం?

స్త్రీలు తీవ్రమైన ఆర్థిక, రాజకీయ పోరాటంలో పాల్గొనకపోతే తమహక్కులను సంపూర్ణంగా పొందజాలరు. ఆర్థిక, రాజకీయాలను విడచి విద్యావిషయాలకోసం, సాంఘికవిషయాలకోసం ఉత్తుత్త తీర్మానాలుచేస్తే స్త్రీలఉద్యమం ముందుకి ఏలాగు పోతుంది? ఆర్థికదాస్యం తొలగినిదే రాజకీయ, సాంఘిక హక్కులను పొందడానికి వీలుండదు. కావున, ఆర్థిక, రాజకీయ పోరాటంలో జోక్యం కలుగజేసికోకుండా మహిళాసభ స్త్రీలఉద్యమాన్ని నడిపించబోవడం ఎంతమాత్రం లాభం లేదు.

కావున, ఈ కొరతదీర్చడానికే ఇటీవల ఆంధ్రదేశమంతటా "జిల్లా మహిళాసంఘాలు" ఏర్పాటు కావింపబడ్డాయి. ఇప్పటికప్పుడే చాలచోట్ల మెంబర్లను చేర్పించడం, సంఘాలను స్థాపించడం జరుగుతూంది. కావున, ఆంధ్రదేశంలోని స్త్రీలందరూ ఈ సంఘాలలోజేరి సరియైన పద్ధతులపై ఉద్యమాన్ని నడిపించాలి జిల్లా, తాలూకా, ఫిర్కా, గ్రామసంఘాలను స్థాపించి సంస్థను బాగా బలపరచాలి. స్త్రీలంతా ఉద్యమంలో పాల్గొని తమహక్కులకోసం పోరాడాలి. ఆంధ్రదేశంలోని ఈ మహిళాసంఘాలు అఖిలభారతమహిళాసంఘానికి పునాది నేర్పాటు చేయాలి.

జపానులో యుద్ధవ్యతిరేక ప్రచారం

చైనాలో టా-కంగ్—పా అనేపత్రికఉంది. ఆపత్రిక టీన్‌స్టన్‌ను జపాను ఆక్రమించుకొనకముందు అక్కడ ప్రచురించబడేది. తర్వాత షాంగైలో ప్రచురింపబడుతూఉంది. దానిలో జపానుసైనికులు యుద్ధంలో పాల్గొన రాదంటూ జపాన్ రైతునావికసంఘం, ట్రేడుయూనియన్ సంఘం, మరికొన్ని దేశభక్తసంఘాలు కలిసి ప్రకటించాయి.

"చైనాకు పంపబడిన సైనికులారా! పాపం! ఎంతో జాలివేస్తుంది. మీరు మీదేశాలనుండి పరాయిదేశానికి మీరక్తాన్ని ధారపోయడానికి పోయారు. మీరు మిమ్మల్నే బలిచేసుకుంటున్నారు. యింతకీ మీరెవరికోసం పోరాడుతున్నారు? మిలటరీ అధికారులకోసం. పెద్ద పెట్టుబడిదారులకోసం. కాని మీపిల్లలు, భార్యలు దారిద్ర్యములో మున్గితేలుతున్నారు.

మంచూరియాలో పూర్వం 200,000 మంది మనవారు చచ్చారు. దేనికోసం? మనం చేసే బలిఅంతా ధనికులూ—మిలటరీ అధికారుల స్వార్థంకోసంగాదా?

ఈ స్వార్థపరుల తియ్యనిమాటలకు ఇంక మనం మోసపోగూడదు. ఈరక్తపిపాసుల దాహానికి అంతు ఉండదు. యుద్ధాలు సాగుతూనే ఉంటాయి. మన పిల్లలు, పెళ్ళాలు దారిద్ర్యంతో, ఆకలితో నరకకూపంలో కొట్టుకులాడుతూనే ఉంటారు.

చైనావారు మనశత్రువులా? కాదు. ధనికుల సైనికాధికారుల తృష్ణకి మనం యుద్ధం చేస్తున్నాం. మనం బలిఅవుతున్నాం. మనసోదరుల కుత్తుకలు కత్తిరించుతున్నాం. మనం మన మరణశయ్యనే అలంకరించుకుంటున్నాం.

యుద్ధంచేయడమే తన దేశాన్ని ప్రేమించడమని అర్థంకాదు. నిజమైన దేశభక్తి ప్రజలజీవనం వృద్ధిపరచడం. అదే నిజమైన జాతీయత. మన దుర్గతికి— నిరుద్యోగానికి—ఆకలికి కారకులు నగు పెట్టుబడిదారులు — మిలటరీ యధికారులే నిజమైన శత్రువులు. వార్నే దేశద్రోహులు."

(4 వ పేజీ తరువాయి)

5. శిస్తు, మక్తాలు వసూలుసందర్భములో రైతులనుండి జీవితానికవసరమైన కనీసపుభూమియిల్లు, పశువులు, ధాన్యమువగైరాలు జప్తులోనికి రాకుండా చేయుట.

6. జమీందారులకు వెట్టిచేయుట, మర్యాదకై చేయవలసియుండు యితర నిర్బంధాలు వెంటనే తొలగించుట.

7. జలదారులు జమీందారులఖర్చుపై నిర్బంధముగా బాగుచేయించాలనీ లేనిచో డి. పి. డబ్లియు శాఖా వారిపరం చేయుట.

8. అడవులలో రైతులకు కూలీలకు, పుల్లరి హక్కు-కట్టె, కలప, ఆకు, ఉచితంగా గృహోపయోగాలకు తెచ్చుకొనే హక్కునిచ్చుట.

9. భూమిశిస్తు విధానాన్నిమార్చి ఆదాయాన్ని అనుసరించి, వృద్ధిక్రమానుసారముగా ఇన్‌కమ్‌టాక్సుపద్ధతిని వన్నువిధించుట. కాంగ్రెసుమంత్రులు ఇవన్నీ శాసనరూపేణా వెంటనే అమలుజరుపుట అవసరం. (ఇటులేకార్మికులకుసంబంధించిన కనీసపుహక్కులు)

అంతేగాని జమీందారి సభవారి మాటలు, వారిపక్షపత్రికలజోలపాటలకు చెవియొగ్గినచో, రైతులు విశ్వాసాన్నిగోల్పోతారు. అంతేకాంగ్రెసుకు స్వాతంత్ర్యోద్యమానికి బలగమైన ప్రజలపక్షాన్నుండి జమీందారుల పక్షానికి జేరుతారు. ఆ పాలసీ సామ్రాజ్యవాదుల వైపుకు దారితీయుటకుకూడ ఎంతో అంతరముండదు. కాన కాంగ్రెసుమంత్రులు రైతులకు, కార్మికులకు హక్కులనిచ్చే శాసనాల్తో ముందుకుసాగాలి. చేయగలిగారా, మంచిది! ప్రజలకుసౌకర్యాలు కల్గించినవారౌతారు.

గవర్నర్లు ప్రత్యేకాధికారాల్తో అడ్డువచ్చారా? ప్రజాసామాన్యమంతా మంత్రులవైపు. డెడ్‌లాక్సుకు (ప్రతిష్టంభనలకు) జడిసి, జమీందారులకు లొంగారా ప్రజలవిశ్వాసాన్ని గోల్పోతారు. జమీందారుల మెప్పులు, సామ్రాజ్యవాదుల ఆశీస్సులు అందొచ్చుగాని అశేషజనసామాన్యం వ్యతిరేకమవుతుంది. రెండేమార్గాలు కాంగ్రెసుమంత్రులకు: (1) కార్మిక కర్షకుల కనీసపుకోర్కెలు సాధించుటకు శాసనాలతో ముందుకుసాగుట. చేయగల్గితేచేయుట, డెడ్‌లాక్ (ప్రతిష్టంభన) వస్తే ఎదుర్కోడం జంకులేకుండా (2) జమీందారులు, ధనస్వాములకు వారి కండమైన సామ్రాజ్యవాదానికి లొంగారా, వారికి ప్రజలకు మధ్య అంతర మేర్పడుతుంది?

యువకులు, సోషలిష్టుల కర్తవ్యము.

దేశమందంతటా, కార్మికులలో, రైతాంగములో ఉన్న కదలికను గమనించాలి. ఇదే మంచిసమయం, వర్గసంఘాలనిర్మాణానికి బలపరచడానికి. సంఘబలం, నిర్మాణబలం లేనిదే ప్రజలలోవున్న ఉత్సాహం శక్తి వృథా అవుతుందనేసంగతి మరచిపోరాదు.

—0—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిష్టు పార్టీ

ఈక్రిందపేర్కొనబడిన ప్రశ్నలకు సమాధానములు కావలయును. వాని ఆధారపరచుకొని శాసనసభా జాయింటు సెలెక్టు కమిటీముందు, సోషలిష్టు పార్టీ సూచించిన సవరణలుపెట్టి వ్యవసాయదారులకందరికి ఋణనివారణ చట్టము ఉపయోగపడునటులుంచుటకు మన సవరణ లంగీకరించవలెనని రుజువుచేయవచ్చును.

జిల్లాకు పదిగ్రామాల నుండియైన వివరాలు కావలెను. లేనిచో చేయగలిగినంత విషయమును సమకూర్చి, రాష్ట్రసంఘఆఫీసుకు 7 జాన్యువరి 1938 లోపల పంపగోరుదును.

ప్రశ్నలు

1. గ్రామములోని వ్యవసాయకుటుంబాల సంఖ్య?
2. ఋణగ్రస్తులైన కుటుంబాల సంఖ్య?
3. కుటుంబము యొక్క అప్పు? ఎంతకాలమయింది?
4. ప్రతికేసు వడ్డీరేటు యెంత?
5. ఎన్ని కేసులలో వడ్డీ చెల్లించబడినది? ఎంతవరకు?
6. 1937 అక్టోబరు 1 వ తేదీకి నిలచియున్న వడ్డీఎంత?
7. నూటికి 9 కి మించిన వడ్డీయున్నచో, యింతవరకు ఋణదాతకు చెల్లించిన మొత్తము (1) వడ్డీరూపంలోనూ (2) అసలులోను ఎంత?
8. నూటికి 6 వడ్డీమించిన కేసులలో యింతవరకు చెల్లించ బడిన మొత్తం (1) వడ్డీరూపేణా ఎంత? (2) అసలులో ఎంత. ఎన్ని కేసులలో అసలుకు రెట్టింపుచెల్లించారు.
9. కోఆపరేటివ్ సొసైటీలకు బాకీలున్న కుటుంబాల సంఖ్యఎంత? అప్పుమొత్తమెంత?
10. అప్పు ఎన్నిసంవత్సరాల నుంచివుంది? వడ్డీరేటుఎంత? 1. వ అక్టోబరుకు నిల్వయున్న బాకీలో వడ్డీఎంత? అసలెంత?
11. ప్రభుత్వమున కివ్వాలసిన బాకీలమొత్తమెంత?
13. ఆ బాకీల వడ్డీరేటు. ఎన్నిసంవత్సరాలనాటి బాకీయో, 1 వ అక్టోబరునాటికి వున్న బాకీమొత్తమెంతో, వడ్డీయెంతో, అసలుఎంతో? వివరాలు తెలియచెయ్యాలి.

షరా:—శాసనంలో నిర్వచించబడిన వ్యవసాయదారు లెంతమందియున్నారో, వ్యవసాయకూలీలు, ఏసాలుకాసాలు కౌలుతీసికొనువారు, గ్రామంలో ఎంత మందివున్నారో వివరాలు అత్యవసరంగా పంపాలి.

ఏలూరు, 10—12—37. } పి. సుందరయ్య కార్యదర్శి.

ఆం. కాం. సోషలిష్టుపార్టీ.

నవశక్తికి స్వాగతాలు

ఆంధ్రదేశమున తెలుగులో కేవలము సోషలిష్టు భావములను ప్రచారముచేయు పత్రికలేని కొరతను తీర్చుచున్న నవశక్తికి నాస్వాగతము.

రాజకీయపరిస్థితులు నానాటికి విషమించుచున్నాయి. సామాన్య పౌరసత్వహక్కులు కూడా అపహరింప బడుతున్నవి. దేశమందలి అత్యధిక సంఖ్యాకులగు కూలీ, రైతుల జీవనము నానాటికి దుర్భరమగుచున్నది. ప్రభుత్వంలోకూడ రైతు. కూలీసంఘాల స్థాపనకు నిరోధము పోలీసులచే కల్గించబడుచున్నది. సామ్రాజ్యవాద ప్రభుత్వనిర్బంధములు హెచ్చుగుచున్నవి. ఇట్టిపరిస్థితులందు దేశమందలి సామ్రాజ్య వ్యతిరేకసంస్థలన్నియు ఏకమై స్వాతంత్ర పోరాటాన్ని సాగించవలసివుంది.

నేటిప్రధానరాజకీయ నినాదమైన ఈజాతీయైక్య సంఘటనకై 'నవశక్తి' పాటుపడునుగాక!

సోషలిస్టుల ఆదర్శంకూలీ, రైతులరాజ్యస్థాపన. రైతు ఉద్యమాదర్శముగూడ నదియే యని నేనువేరుగచెప్ప నక్కరలేదు. ఈ ఆదర్శాన్నే గలసోషలిస్టు భావప్రచార పత్రికయయిన నవశక్తి రైతులు. కూలీలు మున్నగు ప్రజాసామాన్యములో నవీనఆర్థిక, రాజకీయ భావములను పురికొల్పి వర్గరహితమయిన 'నవయుగ' స్థాపనకు మార్గదర్శినిగా వెలువడిన నవశక్తికి నా అభివందనములు.

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి
అధ్యక్షులు
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం
సం. కార్యదర్శి ఆం. రా. కాంగ్రెసు సంఘం

'నవశక్తి'కి ఆనందంతో ఆశీస్సులు పంపిస్తున్నా. పేరే ఉత్సాహాన్ని పురికొల్పుతుంది. వ్రాతలుమరింత ఉత్సాహంగా ఉంటాయని నమ్ముతున్నా అపోహలు, అలజడి అమితంగాఉన్నయీరోజులలో అతివాద వాఙ్మయంయొక్క అవసరం చాలాఉంది. సందేహాలు కుప్పతిప్పలుగా వెలువడుతూన్న వాతావరణంలో సమాధానం చెప్పి సంతృప్తి పరచేవాళ్లు తక్కువ. ధనపరిభావం ప్రబలంగా ఉన్నసమాజంలో పత్రికలు, సాహిత్యం— జీవితాశయాలని ఆదర్శాలని చిత్రించే అన్నిసాధనాలలగ— ధనస్వాముల హస్తాల్లో కీలుబొమ్మలగుట సహజం. అట్టిసందర్భంలో 'నవశక్తి'కంతా యెదురీతే. మార్గమంతా కంటకావృతమే. కాని నూతన భావాలలో ఎప్పుడూ ఎంతోబలంఅంతర్గర్భితమైయుంటుంది. అందుచే 'నవశక్తి' నవ్యభావ గర్భితయై వర్థిల్లి నోరువాయులేక అజ్ఞానాంధకారమున మునిగియున్న అశేషజనానికి జ్ఞానజ్యోతియై ప్రకాశిస్తుందని నమ్ముతున్నాను.

కమలాదేవి చటోపాధ్యాయి

నవశక్తి అను పేరుతో వెలువడు పత్రిక ప్రజలకు అనేకవిధముల సేవజేయునని నమ్ముచున్నాను. యీ పేరులోనే అట్టిభావమున్నది. యీ పత్రికాసంపాదకులు శ్రీయుత మద్దూరి అన్నపూర్ణయ్యగారు పూర్వముకొంతకాలము శీతానగరం సత్యాగ్రహ ఆశ్రమము నుండి వెలువడు కాంగ్రెసు పత్రికను సమర్థతతో నడిపిన సంగతి ఆంధ్రలోక మెరుగును. ఆరోజులలో ప్రతి ఆంధ్రునిచేతిలోను కాంగ్రెసు పత్రిక ఉండితీరినది.

వీరివ్రాతలు కడు సొంపుగానుండును. భావములు గంభీరముగానుండి ఉత్తేజముకలిగించును. పేరుమారినను మనుష్యులు వారే. నవశక్తి ఆంధ్రులకు క్రొత్తశక్తి నొసగి ఆర్థికముగాను రాజకీయముగాను దేశమునకు అన్నివిధముల ముఖ్యముగరైతులకు తోడ్పడగలదనియు యీ పత్రిక చిరకాలముప్రజాసేవచేయుగాక యని కోరుచున్నాను.

మాగ్ని సుబ్బారావు
ప్రెసిడెంటు,
రాజమంద్రీతాలూకా కాంగ్రెసుకమిటీ.

ఈనవయుగములో పీడితులయిన కార్మికకర్షకుల నుద్ధరించుటకు అపరశక్తివలె వెలువడుచున్న నీవెంతయు పూజ్యురాలవు.

ప్రస్తుతము దేశమున అడచివేయబడుచున్న వర్గములలో నూతనచైతన్యముగలిగించ కంకణముగట్టి



కేవలము సామ్యవాదాదర్శములతో త్యాగమూర్తియై సామ్యవాదనాయకులైన కామ్రేడ్ అన్నపూర్ణయ్యగారి వలన పలుదిశల ప్రాకియుంట మరింతప్రశంసార్హవు.

ఆదర్శప్రాయమైన రష్యను సామ్యవాద ప్రభుత్వముయొక్క దినదినాభివృద్ధిని ఆంధ్రదేశమున పల్లెపల్లెల చాటి జనసామాన్యమును మేల్కొలిపి విజ్ఞానపూరితుల జేయుదురుగాత.

ప్రపంచమునందలి వివిధనిరంకుశ ధనాఢ్యప్రభుత్వములయొక్క క్రూరతను ఏకరువుపెట్టి అమాయిక ప్రజాసమూహముయొక్క మాంద్యమును త్వరలో పారద్రోలుచువుగాత.

ఇట్టి ఆదర్శప్రాయమైన ఓనవశక్తీ! సామ్యవాద ప్రభుత్వములలోఉన్న స్త్రీ స్వాతంత్ర్యము భారతనారీమణులకు ప్రాప్తమగునట్లు నీశక్తిసామర్థ్యముల జూపుమనిమేము నిన్ను వేరుగ గోరవలయునా?

సామ్యవాదయువజన, కార్మిక, కర్షక స్త్రీ సంఘములన్నియు నీకుచేయూతనొసగి నీశక్తిని ద్విగుణీకృత మొనర్చుగాత.

మాసంఘము తరపుననీకి మాహృదయపూర్వ కాశీస్సులు—

నల్లమోతు నేని సీతామహాలక్ష్మమ్మ.
[illegible]కృష్ణాజిల్లా మహిళాసంఘాధ్యక్షురాలు.

పేరు నవశక్తి. నడిపేది నాడు "కాంగ్రెసు"ను నడిపిన కామ్రేడ్ అన్నపూర్ణయ్య. సమర్థించేది సామ్యవాదం. తీవ్రవాదులకు పత్రికలేనిలోపం నేటితో తీరింది. 'నవశక్తి' కష్టజీవులను కార్మికకర్షకులకు కల్పతరువు. యువజనుల కాశ్రయము. స్త్రీలకుప్రాపు. అణగద్రొక్కబడిన అన్నివర్గాలకు ఆశాజ్యోతి. 'నవశక్తి' నశించిందంటే ఆంధ్రదేశంలో నవశక్తి నీరుకారిందన్నమాట. ఆంధ్రయువకుడా! ఆరిపోయిందా నీపౌరుషాగ్ని? లేనిచో లెమ్ము 'నవశక్తి' నుద్ధరింప నడుముకట్టుము.

అల్లూరి సత్యనారాయణ,
కార్యదర్శి, ఆంధ్రయువజనసంఘము.

యువ దుందుభి.

(జయరాం)

"యువకులము మేము మాకువిప్లవమె దారి"
కుటిల రాజీలు మాకెప్డు కూడిరావు
వ్యాధి మూలమె హతమార్చు మతము మాది
బాహ్య చిహ్నము లన్నిటిన్ బాపి మేము
తృప్తి పడజాల మెప్పుడుతెలివిదక్కి
శ్రమయె ఫలమను నార్యోక్తి సామ్యమతము
జోగికిని తిండిపోతుకు చోటు నిడము
శక్తి కొలది పాటుపడుట సముచితంబు
అవసరము మించి నైకొంట అనుచితంబు
మాది మాదను స్వార్థాంధ మమత యేల?
రైలు బిహదారి గనులు వేయేల సకల
సంపదను సృష్టిచేసెడు సాధనములు
ఉర్వి నుమ్మడి సొత్తుగా నుండుటదియె
మాదు మతమున సార్థక మంత్ర మౌట
నిక్కువంబు ముమ్మాటికి నిక్కువంబు
సంతతము విప్లవంబని చింతసేయు
బాంబువాది తా బాములన్ బడుచె కాని
బానిసత్వంబు నెట్టుల బాపగలడు?
వ్యక్తి హత్యలు విప్లవ పంథ యగునె?
రైతు హక్కుల రక్షణ రహిని జరిపి
కార్మికోత్తమ పాలన కూర్మినిలిపి
కుటిల కులత్వముల నెల్ల కూల్చివైచి
జాతి మత భేదముల నెల్ల పాతిపెట్టి
నెలత దాస్యము నంతను నీటగల్పి
పేద ధనిక భావంబుల పీచమడచి
సర్వ సమతను సర్వత్ర సర్వజేసి
అదియె ప్రాణము నఖిలమంచు
సకల రోగనివారిణి సామ్యవాద
దుందుభిని మ్రోయ జేయింతు మెందుమేము.

(2 వ పేజీ తరువాయి.)

ఆదాయము / ఖర్చు

1—7—1930 నుంచి 30—6—1931 కు

ఆదాయము	రు	అ	పై	ఖర్చు	రు	అ	పై
చితానిల్వ	111	8	9	అర్చకునకు జీతం	96	0	0
భూములవల్ల ఆదాయము	150	7	6	పూజకు అయ్యిన ఖర్చు	33	6	6
తీసుకొన్న అప్పు	100	0	0	నందాదీపము	27	8	0
	రు 362	0	3	తదియారాధనకు	48	0	0
				పోస్టేజి	0	9	0
				ప్రయాణం ఖర్చులు	21	1	0
				వ్యవహారం ఖర్చులు	78	8	6
				చితానిల్వ	56	14	9
					రు 362	0	3

1—7—1931 నుంచి 30—6—1932 కు

ఆదాయము	రు	అ	పై	ఖర్చు	రు	అ	పై
చితానిల్వ	56	14	9	అర్చకునకు జీతం	96	0	0
భూములవల్ల ఆదాయము	180	0	0	పూజాఖర్చులు	19	0	0
అప్పులు తీసుకొన్నది	50	0	0	నందాదీపము	20	14	0
చేబదులు తీసుకొన్నది	10	0	0	తదియారాధన	48	0	0
	రు 296	14	9	కోర్టుఖర్చులు	31	6	0
				ప్రయాణం ఖర్చులు	0	6	0
				ప్రహరీగోడలకు మరామత్తులు	43	12	9
				టెంపుల్‌కమిటీకి కంట్రిబ్యూషన్	7	0	0
				చేబదులు తీర్చినది	10	0	0
				చితాఆఖరు నిల్వ	20	8	0
					రు 296	14	9

1—7—1932 నుంచి 30—6—1933 కు

ఆదాయము	రు	అ	పై	ఖర్చు	రు	అ	పై
చితానిల్వ	20	8	0	అర్చకునకు జీతం	96	0	0
భూములవల్ల ఆదాయము	136	12	0	పూజకు ఖర్చులు	19	0	0
ట్రస్టీవల్ల ఎడ్వాన్సు చేయబడ్డది	265	0	0	నందాదీపము	19	13	6
	రు 422	4	0	తదియారాధన	48	0	0
				ప్రయాణం ఖర్చులు	26	7	6
				కోర్టుఖర్చులు	37	8	0
				ధాన్యము కాలవకుచేరుబడి ఖర్చులు	2	13	0
				భూమిపన్ను	18	0	0
				హిందూరిలిజియస్ ఎండోమెంటుబోర్డుకు కంట్రిబ్యూషన్	18	8	0
				తిర్గి ట్రస్టీకి ఇయ్యబడిన ఎడ్వాన్సు	135	0	0
				చితా ఆఖరు నిల్వ	1	4	0
					రు 422	4	0

1—7—1933 నుంచి 30—6—1934 కు

ఆదాయము	రు	అ	పై	ఖర్చు	రు	అ	పై
చితానిల్వ	1	4	0	అర్చకునకు జీతం	96	0	0
భూములవల్ల ఆదాయము	166	12	6	పూజాఖర్చులు	19	0	0
ట్రస్టీవల్ల ఎడ్వాన్సు చేయబడినది	215	0	0	నందాదీపము	20	0	0
	రు 383	0	6	తదియారాధన	48	0	0
				కోర్టుఖర్చులు	29	12	3
				భూమి పన్ను	20	2	0
				ధాన్యములో తెకకు అయ్యిన ఖర్చు	3	4	3
				హిందూరిలిజియస్ ఎండోమెంటుబోర్డుకు యిచ్చినకంట్రిబ్యూషన్	19	2	0
				ట్రస్టీకి తిరిగియిచ్చిన ఎడ్వాన్సు	125	0	0
				చితాఆఖరు నిల్వ	2	12	0
					రు 383	0	6

1—7—1934 నుంచి 30—6—1935 కు

ఆదాయము	రు	అ	పై	ఖర్చు	రు	అ	పై
చితానిల్వ	2	12	0	అర్చకునకు జీతం	96	0	0
భూములవల్ల ఆదాయము	299	5	0	పూజాఖర్చులు	24	0	3
ట్రస్టీవల్ల తీసుకొన్న Donation	5	0	3	నందాదీపము	29	7	0
ట్రస్టీవల్ల చేయబడ్డ ఎడ్వాన్సు	36	0	0	తదియారాధన	48	0	0
	రు 343	1	3	ప్రింటింగు ఖర్చులు	21	4	0
				భూమిపన్ను	9	14	0
				ట్రస్టీవల్ల చెల్లించిన ఎడ్వాన్సు	88	[illegible]	[illegible]
				చితాఆఖరు నిల్వ	[illegible]	[illegible]	[illegible]

దేవులపల్లి రామమూర్తిశాస్త్రి
ట్రస్టీ
11—12—37

[ప్రకటన. ఎ. (1)]



నొప్పులు, నరుకులు, కాలుట్లు

మొదలగువానికి మేలైన మందు

—బాధను అతిశీఘ్రముగ నివారించి,

క్రొత్తచర్మమును బహుత్వరితముగా పెంచుటలో

సాటిలేని ఔషధము



చల్లదనమును కలుగజేయుచు, అంటువ్యాధులను

దరిజేరనివ్వక, క్రిములను సంహరించుచు—

మనోహరమగు పరిమళమును

వెదజల్లు నవనీతము

దుర్లభములు, అమూల్యములు అగు

అనేక మూలికల సంయోగముచే

తయారు చేయబడిన అమృతము

స్టాకిస్టులు ఏజెంట్లు:

1. మద్రాసు స్వదేశీ ఎంపోరియం, మౌంట్‌రోడ్డు, మద్రాసు
2. జనరల్ స్వదేశీ ఎంపోరియం ఎస్ప్లనేడ్, మద్రాసు
3. బ్రాహ్మణాల్ అండ్ సన్సు, బెంగుళూరు
4. ఆర్యన్ ఫార్మసీ, నెల్లూరు.
5. తాతా రామయ్యశెట్టి అండ్ సన్సు, ఒంగోలు
6. సెంట్రల్ ఫార్మసీ అండ్ మెడికల్ స్టోర్సు, చీరాల
7. ఏ. ఎస్. ఆర్. ఆంజనేయులు, బాపట్ల
8. శ్రీనివాస్ అండ్ కంపెనీ, తెనాలి
9. వసుంధరా స్టోర్సు, లక్ష్మీరోడ్, పూనా
10. ప్రకాజీ అండ్ సన్సు, అరండల్‌పేట, గుంటూరు
11. సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ
12. నందిపాటి రంగనాయకులు, బెజవాడ
13. బెజవాడ మెడికల్ హాల్, బెజవాడ
14. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు
15. కొరుకొండ జగజ్జననీరావు, పెద్దాపురం అండు సామర్లకోట
16. ప్రభాత ట్రేడింగ్ కంపెనీ, కాకినాడ
17. చామర్తి రాజారావు, పిఠాపురము
18. జయలక్ష్మీ నారాయణ అండ్ కో, తుని
19. బి. ఆర్. శాస్త్రి, అనకాపల్లి
20. కారుమూరి వెంకటసుబ్బారావు, పర్లాకిమిడి
21. మెడికల్ హాల్ అండు స్టోర్సు, అమలాపురం

ఒక అణా బిళ్ల పంపువారికి శాంపిల్ ఉచితముగా పంపబడును

అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

వివరములకు: వీటో మాన్యుఫేక్చరింగ్ కంపెనీ, రాజమండ్రీ.

Printed by V. Suryanarayana Sastry at Srinivasa Press
and Edited and Published by M. Annapurniah } Rajahmundry.

END OF VOLUME